195	గ్రామ కంఠం	మిరియాల [illegible] తండ్రి రామయ్య	మెరక	2 178	256.37	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	జామ 1
196	గ్రామ కంఠం	మిరియాల పెద్దయ్య తండ్రి చిన్నయ్య	మెరక	[illegible]	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	మామిడి-2
197	గ్రామ కంఠం	మిరియాల ముత్యాలు తండ్రి పెద్దయ్య	మెరక	2/79	365.21	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక	మామిడి 1, సీతాఫలం 2
198	గ్రామ కంఠం	మిరియాల వెంకటేశ్వరులు తండ్రి పెంటయ్య	మెరక	2 34	911.71	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, పందిరి	వేప-1, మామిడి-1, [illegible]-1, నిమ్మ-1
199	గ్రామ కంఠం	[illegible] తండ్రి వెంకటేశ్వరులు	మెరక	[illegible]	448.64	మట్టి గోడలు, సిసి ఫ్లోరింగ్, అటక, [illegible], ఎక్స్‌ట్రా ఫ్లోరింగ్ (బెడ్)	—
200	గ్రామ కంఠం	మిరియాల వంశీ తండ్రి వెంకటేశ్వరులు	మెరక	2 48/1	222.6	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక	—
201	గ్రామ కంఠం	మిరియాల వెంకటేశ్వరులు తండ్రి పెద్దయ్య	మెరక	2/48	681.95	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, పశువుల పాక, తాటాకు గోడ, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	మామిడి-1, ఎర్ర చందనం-1, నేరేడు-1, వేప-2
202	గ్రామ కంఠం	[illegible] మంగమ్మ భర్త పెద్దయ్య	మెరక	2/85	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక	—
203	గ్రామ కంఠం	కారం సుబ్బయ్య తండ్రి బొజ్జయ్య	మెరక	2-101	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, తాటాకు గోడ, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	చింత 2, సీతాఫలం 4, నిమ్మ 1, వేప 4, మామిడి-1
204	గ్రామ కంఠం	కారం రాజబాబు తండ్రి బొజ్జయ్య	మెరక	2-105	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, తాటాకు గది, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	చింత 2, మామిడి 2, సీతాఫలం 4, వేప 1
205	గ్రామ కంఠం	కాక రాములు తండ్రి ముత్యాలు	మెరక	2-106	[illegible]	తాటాకు ఇల్లు 1, మట్టి గోడలు, అటక, తాటాకు ఇల్లు 2, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, తాటాకు గది, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	కొబ్బరి-1, చింత-4, మామిడి-1, జామ-1, వేప-1, [illegible]-1, సీతాఫలం-10
206	గ్రామ కంఠం	కాక రాజమ్మ భర్త [illegible]	మెరక	2 107	159.81	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక	నిమ్మ 1, [illegible] 1, చింత 1
207	గ్రామ కంఠం	కాక లక్ష్మయ్య తండ్రి ముత్యాలు	మెరక	[illegible]	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక	మామిడి-1, జామ 1, సీతాఫలం 1, తాడి 1, [illegible] 1, మునగ 1, కొబ్బరి 1
208	గ్రామ కంఠం	ముర్తి మంగమ్మ భర్త వీరయ్య	మెరక	2-87	121.10	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక	తాడి 1, సీతాఫలం 10
209	గ్రామ కంఠం	కోడే వెంకటేశ్వరమ్మ భర్త [illegible]	మెరక	3 5	344.99	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు	మామిడి-1, సీతాఫలం-1, నిమ్మ-1
210	గ్రామ కంఠం	[illegible] బయమ్మ భర్త [illegible]	మెరక	3-4	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సిసి ఫ్లోరింగ్, అటక	—
211	గ్రామ కంఠం	కొర్సా [illegible]	మెరక	2 69/1	172.22	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సిసి ఫ్లోరింగ్, అటక	మామిడి 4
212	గ్రామ కంఠం	కొర్సా కుమారస్వామి తండ్రి వెంకటరామయ్య	మెరక	3 7	359.34	తాటాకు ఇల్లు, మట్టి గోడ, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, తాటాకు గది, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	
213	గ్రామ కంఠం	కొర్సా [illegible] తండ్రి కుమారస్వామి	మెరక	2-60	322.40	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు	మునగ 1, నిమ్మ 1
214	గ్రామ కంఠం	సోడి అర్జున తండ్రి లక్ష్మయ్య	మెరక	—	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక	సీతాఫలం-4, చింత-2, [illegible], జామాయిల్-1, నిమ్మ-1, మామిడి-1
215	గ్రామ కంఠం	ముర్తి సూరమ్మ భర్త వీరయ్య	మెరక	2/70	121.10	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, అటక	
216	గ్రామ కంఠం	ముర్తి వెంకటేశ్వర రావు తండ్రి వీరయ్య	మెరక	[illegible]	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, తాటాకు గోడ, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	తాడి 6, చింత 3, మామిడి 8, జామ 2
217	గ్రామ కంఠం	[illegible] భర్త పోలయ్య	మెరక	2-109	329.50	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	మామిడి 5, చింత 1, నిమ్మ 1, సీతాఫలం 1
218	గ్రామ కంఠం	ముర్తి శ్రీరాములు తండ్రి వీరయ్య	మెరక	2/28	567.76	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, తాటాకు గోడలు, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	చింత 1, తాడి 4, సీతాఫలం 1, మామిడి 1, అరటి 3, కుంకుడు 1
219	గ్రామ కంఠం	[illegible] తండ్రి [illegible]	మెరక	3/4	595	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, కబ్ బోర్డ్స్, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	తాడి 11, జామ 2
220	గ్రామ కంఠం	ఉకే వెంకమ్మ భర్త వెంకయ్య	మెరక	[illegible]	59.42	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	తాడి 5, సీతాఫలం 1, సీమ చింత 1
221	గ్రామ కంఠం	ఉకే వెంకటేశం తండ్రి వెంకయ్య	మెరక	2-112	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	జామ 1, మామిడి 1, మునగ 1
222	గ్రామ కంఠం	ఉకే ముత్యాలు తండ్రి వెంకయ్య	మెరక	[illegible]	[illegible]	తాటాకు ఇల్లు, సిసి ఫ్లోరింగ్, అటక	—
223	గ్రామ కంఠం	చీమల నరసింహా రావు తండ్రి [illegible]	మెరక	7 8	672.53	తాటాకు ఇల్లు 1, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు ఇల్లు 2, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్	కొబ్బరి 1, అరటి 1
224	గ్రామ కంఠం	చీమల వెంకటేశ్వర రావు తండ్రి వెంకట రమణ	మెరక	3 2	786.5	తాటాకు ఇల్లు 1, తాటాకు ఇల్లు 2, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్, ఎక్స్‌ట్రా ఫ్లోరింగ్ (బెడ్)	తాడి-1, సీతాఫలం-1, గన్నేరు-1, కొబ్బరి-1, మామిడి-5
225	గ్రామ కంఠం	[illegible] పుల్లమ్మ భర్త సత్యనారాయణ	మెరక	2 40	81.96	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	—
226	గ్రామ కంఠం	పసుపులేటి [illegible] రాజు తండ్రి [illegible]	మెరక	2 40	407.06	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సిసి ఫ్లోరింగ్, అటక	—
227	గ్రామ కంఠం	[illegible] తమ్మయ్య తండ్రి ముత్యాలు	మెరక	—	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	మామిడి, నేరేడు-1, నిమ్మ-1
228	గ్రామ కంఠం	కారం తమ్మయ్య తండ్రి బోడియ్య	మెరక	2 25	904.6	తాటాకు ఇల్లు 1, మట్టి గోడలు, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు ఇల్లు 2, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	వేప 3, తాడి 1, వేప 1
229	గ్రామ కంఠం	కారం రాజులు తండ్రి బోడయ్య	మెరక	2-74	604.15	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, పశువుల పాక, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	అరటి-2, మామిడి-4
230	గ్రామ కంఠం	ఉకే రాజులు తండ్రి నాగులు	మెరక	[illegible]	714.48	ఏసి షీట్ హౌస్, ఏసి షీట్ మరుగు దొడ్డి, తాటాకు వంట గది, పశువుల పాక, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్, ఎక్స్‌ట్రా ఫ్లోరింగ్ (బెడ్)	మామిడి-2, అరటి-1, వేప-1
231	గ్రామ కంఠం	ఉకే నారాయణ తండ్రి నాగులు	మెరక	[illegible]	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పశువుల పాక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్, ఎక్స్‌ట్రా ఫ్లోరింగ్ (బెడ్)	అరటి-1, నిమ్మ-1, వేప-1, జామ-1
232	గ్రామ కంఠం	కారం లక్ష్మయ్య తండ్రి రాజులు	మెరక	2-24	315.28	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పశువుల పాక, అటక, పందిరి	మామిడి-1, జామ-1
233	గ్రామ కంఠం	కారం బ్రమ్మయ్య భర్త [illegible]	మెరక	[illegible]	56.04	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	—
234	గ్రామ కంఠం	కారం బోడియ్య తండ్రి రాజులు	మెరక	2 83/1	370.57	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	నిమ్మ 1, జామ 1, మామిడి 2
235	గ్రామ కంఠం	ఉకే [illegible] కుమార్ తండ్రి కన్నయ్య	మెరక	2-20	746.67	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	పనస-1, జామ-2, మామిడి-1
236	గ్రామ కంఠం	కారం ముత్యాలు రావు తండ్రి [illegible]	మెరక	[illegible]	529.24	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, ఏసి షీట్ మరుగు దొడ్డి, పశువుల పాక, తాటాకు గోడ, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	మామిడి 1, చింత 1, తాడి 2, నిమ్మ-1
237	గ్రామ కంఠం	ఉకే [illegible] తండ్రి భద్రయ్య	మెరక	8 1	480.88	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది 1, తాటాకు వంట గది 2, పశువుల పాక, అటక, ఎక్స్‌ట్రా ఫ్లోరింగ్ (బెడ్), ఎక్స్‌ట్రా ఫ్లోరింగ్	మామిడి-1, సీతాఫలం-1, తాడి 7, చింత-1
238	గ్రామ కంఠం	కోడే రాజులు తండ్రి రామయ్య	మెరక	[illegible]	[illegible]	తాటాకు ఇల్లు, సిమెంట్ ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు వంట గది, ఏసి షీట్ మరుగు దొడ్డి, ఎక్స్‌ట్రా ఫ్లోరింగ్	సీతాఫలం-1, జామ 2, వేప-2, చింత-1
239	గ్రామ కంఠం	[illegible] లక్ష్మమ్మ తండ్రి ముత్యాలు	మెరక	—	[illegible]	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	చింత-2, తాడి-5, మామిడి-1
240	గ్రామ కంఠం	ఉకే [illegible] తండ్రి నాగులు	మెరక	3-16	443.12	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	చింత-1, వేప-1, మామిడి-1, సీతాఫలం 4
241	గ్రామ కంఠం	[illegible] మల్లమ్మ భర్త ముత్యాలు	మెరక	3/1	250.58	తాటాకు ఇల్లు, అటక, పశువుల పాక, అటక	మామిడి-1, తాడి-1
242	గ్రామ కంఠం	[illegible] సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య	మెరక	3-14	[illegible]	ఏసిసి షీట్ హౌస్, వరండా, ఏసిసి షీట్ వరండా, వరండా, గోడ	—
243	గ్రామ కంఠం	కోడే మల్లేశ్ తండ్రి లక్ష్మయ్య	మెరక	[illegible]	674.55	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పశువుల పాక, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	—
244	గ్రామ కంఠం	కోడే సీతయ్య తండ్రి వెంకయ్య	మెరక	3/117	729.45	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పశువుల పాక, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	తాడి 3, [illegible] 1
245	గ్రామ కంఠం	కోడే శ్రీనివాసు తండ్రి [illegible]	మెరక	2 90/1	190.88	తాటాకు ఇల్లు, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	—
246	గ్రామ కంఠం	కారం బొజ్జమ్మ భర్త రాజులు	మెరక	3 81	691.84	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పశువుల పాక, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	గన్నేరు-1, వేప-1, సీతాఫలం-5, చింత-1
247	గ్రామ కంఠం	[illegible] చిన్న వెంకయ్య తండ్రి [illegible]	మెరక	[illegible]	398.78	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	చింత-2, తాడి-1, జామ-1
248	గ్రామ కంఠం	కోడే [illegible] భర్త [illegible]	మెరక	2-97	181.14	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	మునగ-1
249	గ్రామ కంఠం	కారం లక్ష్మయ్య తండ్రి నరసయ్య	మెరక	2-78	870.26	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పశువుల పాక, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	
250	గ్రామ కంఠం	కారం లక్ష్మి భర్త [illegible]	మెరక	3-80	222.81	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	—
251	గ్రామ కంఠం	కోడే కన్నయ్య తండ్రి లక్ష్మయ్య	మెరక	3-85	131.86	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	చింత-1
252	గ్రామ కంఠం	కోడే [illegible] భర్త లక్ష్మయ్య	మెరక	3-85	131.86	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	—
253	గ్రామ కంఠం	కారం నాగేశ్వర రావు తండ్రి కన్నయ్య	మెరక	3-103	389.52	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	జామ 1, సీతాఫలం 1, మామిడి-1
254	గ్రామ కంఠం	కోడే పెంటయ్య తండ్రి లక్ష్మయ్య	మెరక	2-99	606.41	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, అటక, పందిరి, పుడ్ గ్రీన్ ఫ్లోరింగ్	—
255	గ్రామ కంఠం	ఉకే చిన్న గంగులు తండ్రి కన్నయ్య	మెరక	2 89	247.57	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	తాడి 1

(మిగతా VIIవ పేజీలో)

(VIవ పేజీ తరువాయి)

256	గ్రామ కంఠం	ఊకే వెంకయ్య తండ్రి ముత్యాలు	మెరక	3/96	625.04	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	మామిడి-2, జామ-1
257	గ్రామ కంఠం	ఊకే చిన్న కన్నయ్య తండ్రి రాజులు	మెరక	3-87	800.48	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పశువుల పాక, అటక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	తాడి-4, సీతఫలం-2, చింత-1, మామిడి-1
258	గ్రామ కంఠం	ఊకే నరసమ్మ భర్త చిన్నయ్య	మెరక	3-95	566.19	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పందిరి	వేప-1, చింత-1, కుంకుడు-1, మునగ-1
259	గ్రామ కంఠం	ఊకే బుచ్చయ్య తండ్రి సారయ్య	మెరక	6-149	780.14	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, ఏసి షీట్ మరుగు దొడ్డు, పశువుల పాక, అటక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	చింత-1
260	గ్రామ కంఠం	ఊకే అప్పా రావు తండ్రి సారయ్య	మెరక	3-91	328.09	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పందిరి	మునగ-1, కుంకుడు-1
261	గ్రామ కంఠం	ఊకే ముత్యాలు తండ్రి సారయ్య	మెరక	3-93	530.86	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	జామ-1
262	గ్రామ కంఠం	ఊకే పెంటయ్య తండ్రి సారయ్య	మెరక	8-15	966.26	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, అటక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	చింత-1, మామిడి-1
263	గ్రామ కంఠం	ఊకే గాంగులు తండ్రి మల్లయ్య	మెరక	3-88	644.74	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	నిమ్మ-1, చింత-1
264	గ్రామ కంఠం	కారం కన్నయ్య తండ్రి శ్రీ రామయ్య	మెరక	2-80	411.4	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పశువుల పాక, అటక	-----
265	గ్రామ కంఠం	కారం కన్నయ్య తండ్రి బోరయ్య	మెరక	3-10	373.48	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	తాడి-1
266	గ్రామ కంఠం	కారం సురేష్ తండ్రి లక్ష్మయ్య	మెరక	3-97	590.27	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	జామ-2
267	గ్రామ కంఠం	ఊకే సీతా రామయ్య తండ్రి మరయ్య	మెరక	3/100	600.92	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	మామిడి-1, జామ-2, ఎర్ర చందనం-1
268	గ్రామ కంఠం	గొంది కన్నమ్మ భర్త చిన్న రాములు	మెరక	3/99	486.29	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పశువుల పాక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	-----
269	గ్రామ కంఠం	మహమూద్ అఫ్జల్ పాషా తండ్రి షరీఫ్	మెరక	2-18	369.53	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఏసి షీట్ మరుగు దొడ్డు, సెప్టిక్ వెల్	తాడి-5, సీతాఫలం-1, జామ-1, మామిడి-1
270	గ్రామ కంఠం	ఊకే లక్ష్మయ్య తండ్రి మరయ్య	మెరక	2-79	754.84	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	మామిడి-1, చింత-2, తాడి-1, ఎర్ర చందనం-1
271	గ్రామ కంఠం	ఊకే ముత్యాల రావు తండ్రి కన్నయ్య	మెరక	2/17	242.19	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	తాడి-4, గనుగా-1, బత్తాయి-1
272	గ్రామ కంఠం	ఊకే పాప రావు తండ్రి కన్నయ్య	మెరక	2-76	783.94	తాటాకు ఇల్లు మట్టి గోడలు, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు వంట గది, పశువుల పాక, పందిరి	ఎర్ర చందనం-1, ఖర్జూరం, సీతాఫలం-3, వేప-3, మామిడి-1, జామ-2
273	గ్రామ కంఠం	కుంజ ఏసుబాబు తండ్రి జోగయ్య	మెరక	2/106	359.31	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పశువుల పాక, అటక	టేకు-2, సీతఫలం-3, తాడి-2, చింత-1
274	గ్రామ కంఠం	ఊకే రామయ్య తండ్రి మరయ్య	మెరక	2-32	646.13	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	సపోటా-1, మునగ-1, వేప-1, మామిడి-1, తాడి-1, సీతాఫలం-2, సుబాబుల్-3
275	గ్రామ కంఠం	మిరియాల సత్తి బాబు తండ్రి ముత్యాలు	మెరక	2-13	810.17	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, గోడలు, పశువుల పాక, పందిరి, ఏసిసి స్లాబ్ మరుగు దొడ్డు, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	చింత-2, కొబ్బరి-1, మామిడి-2, టేకు-1
276	గ్రామ కంఠం	మిరియాల ధనమ్మ భర్త ముత్యాలు	మెరక	5-149	704.69	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	నెమలి చెట్టు-1, మామిడి-2
277	గ్రామ కంఠం	ఊకే రామయ్య తండ్రి మల్లయ్య	మెరక	2-32	522.99	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఫుడ్ గ్రైన స్టోరేజ్	సీతాఫలం-5, చింత-1, మామిడి-1, ఈత
278	గ్రామ కంఠం	పురేమ్ వెంకటేశ్వరులు తండ్రి కన్నయ్య	మెరక	2-12	721.19	తాటాకు ఇల్లు, ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, పందిరి, ఏసి షీట్ మరుగు దొడ్డు	మామిడి-2, ఎర్ర చందనం-1, చింత-1, వేప-1
279	గ్రామ కంఠం	పొట్టిబట్టాల తేజస్విని భర్త కృష్ణార్జున రావు	మెరక	5-155	382.12	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సీఎం ఇటుకల గోడ, అటక	జామ-1, నారింజ-1
280	గ్రామ కంఠం	కారం ముత్యాలు తండ్రి నాగులు	మెరక	2-89	584.28	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పశువుల పాక, అటక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	తాడి-60, మామిడి-6, కొబ్బరి-1, జీడి మామిడి-1, నిమ్మ-1
281	గ్రామ కంఠం	పోలిన శ్రీదేవి భర్త వెంకట రమణ రావు	మెరక	1/1	429.48	పశువుల పాక, తాటాకు గోడ, అటక	-----
282	గ్రామ కంఠం	పురేమ్ నరసింహ తండ్రి లక్ష్మయ్య	మెరక	---	109.79	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	మామిడి-1, నేరేడు-2
283	గ్రామ కంఠం	నకిరికంటి వెంకయ్యమ్మ భర్త కుమార స్వామి	మెరక	---	116.25	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	వేప-1, జామ-1, మామిడి-1
284	గ్రామ కంఠం	పైద కన్నమ్మ భర్త ముత్యాలు	మెరక	---	110.12	తాటాకు ఇల్లు, అటక	మామిడి-1, వేప-1, జామ-1
285	గ్రామ కంఠం	సయ్యద్ జబ్బార్ తండ్రి సలామ్	మెరక	---	664.78	ఏసి షీట్, గోడ, తాటాకు ఇల్లు, అటక, పందిరి	-----
286	గ్రామ కంఠం	కోసుల్లా సత్యనారాయణ తండ్రి వెంకటప్పయ్య	మెరక	---	297.09	తాటాకు ఇల్లు, అటక	-----
287	గ్రామ కంఠం	మిరియాల సీతారామయ్య తండ్రి రామయ్య	మెరక	---	143.16	తాటాకు ఇల్లు, అటక	-----
288	గ్రామ కంఠం	మిరియాల లక్ష్మి భర్త మంగ రాజు	మెరక	2-33	180.84	తాటాకు ఇల్లు, అటక	జామ-1
289	గ్రామ కంఠం	గొంది విజయబాబు తండ్రి నాగులు	మెరక	2-77	255.11	తాటాకు ఇల్లు, అటక పశువుల పాక, అటక	-----
290	గ్రామ కంఠం	గండికట శ్రీను తండ్రి ఏడు కొండలు	మెరక	2-83	106.13	ఏసి షీట్ హౌస్, గోడ, అటక, ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్	తాడి-1

కాబోయే అమ్మకు అండగా

రాష్ట్రంలో గర్భిణులకు ఇంటి వద్దే అన్ని సేవలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



- గర్భం దాల్చినప్పటి నుంచి కాన్పు అయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ
- రక్తహీనత ఉన్న వారికి పోషకాహారం, మందులు పంపిణీ
- డిసెంబర్ నెలలో 3.46 లక్షల గర్భిణులకు రక్తహీనత పరీక్షలు
- 19 ఏళ్ల లోపు బాలికలకూ రక్తహీనత పరీక్షలు
- రక్తహీనత ఉన్న బాలికలకు మందులు, పోషకాహారం
- రక్తహీనతపై గ్రామ సమావేశాల్లో అవగాహన కార్యక్రమాలు

కాకినాడ పాత బస్టాండు ప్రాంతానికి చెందిన ఎం.నూకరత్నం ఎనిమిదో నెల గర్భిణి. భర్త కూలి. రోజూ పనికెళ్తేగాని పూట గడవని పరిస్థితి. ఐదేళ్ల క్రితం ఆమె అక్క గర్భవతిగా ఉన్నప్పుడు వైద్యానికి, పరీక్షలకు, మందులకు అయిన ఖర్చు చూసి భయపడేది. ఇంత ఖర్చు ఎక్కడ భరిస్తామని ఆందోళన చెందేది. ఏడు నెలల క్రితం గర్భం దాల్చినప్పటి నుంచి ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు చూసి చాలా సంతోషపడుతోంది. ఇప్పుడు ఖర్చు గురించిన భయమేలేదు. 'ప్రతి నెలా స్కానింగ్‌తో సహా అన్ని పరీక్షలు పూర్తి ఉచితంగా చేస్తున్నారు. ప్రభుత్వ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి అన్ని సేవలూ అందిస్తున్నారు. రక్త హీనత ఉందని పరీక్షల్లో గుర్తించి, ఐరన్ మాత్రలు ఇస్తున్నారు. పోషకాహారాన్ని సైతం అందిస్తున్నారు. మాకు చాలా సంతోషంగా ఉంది' అని నూకరత్నం చెప్పింది. -సాక్షి, అమరావతి

రాష్ట్రంలో గర్భిణులకు అందుతున్న ప్రభుత్వ సేవలకు ఇదో మచ్చు తునక. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం గర్భిణులు, బాలికల ఆరోగ్యానికి మరింత ప్రాధాన్యతనిస్తోంది. గ్రామ, వార్డు సచివాలయాల కేంద్రంగా సూక్ష్మస్థాయిలో గర్భిణులకు అన్ని సేవలూ అందిస్తోంది. గర్భిణులు, మహిళలు, పిల్లల్లో రక్తహీనత నివారణ ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు నడుం కట్టింది. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యే వరకు వైద్యులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా ప్రతి నెలా గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు, రక్తహీనత పరీక్షలను చేయిస్తోంది. రక్తహీనత స్థాయి ఆధారంగా గర్భిణులను మూడు కేటగిరీలుగా వర్గీకరించి, అందుకనుగుణంగా అదనపు పౌష్టికాహారంతో పాటు మందులను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నారు. తీవ్రమైన రక్తహీనత, మోస్తరు కేసులకు ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు ఇవ్వడంతోపాటు అవసరమైన కేసులకు రక్తమార్పిడిని కూడా చేపడుతున్నారు. ఐఎఫ్ఏ మాత్రలను ఐసీడీఎస్ సరఫరా చేస్తుంది. గత డిసెంబర్ నెలలో ఏకంగా రాష్ట్రంలో 3,46,167 మంది గర్భిణులకు రక్తహీనత పరీక్షలు చేశారు. ప్రతి గురువారం కలెక్టర్లతో జరిగే వీడియో సమావేశాల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంపై సమీక్షిస్తున్నారు.

పిల్లలకు రక్తహీనత పరీక్షలు..

పిల్లల్లో ముఖ్యంగా స్కూళ్లకు వెళ్లే బాలికల్లో రక్తహీనత పరీక్షలను ప్రభుత్వం చేయిస్తోంది. ఈ నెల 25వ తేదీ వరకు 10 – 19 ఏళ్ల వయసులోని 10.61 లక్షల మంది బాలికలకు రక్త పరీక్షలు చేశారు. రక్తహీనత స్థాయి ఆధారంగా వారికి మందులు, అదనపు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. నెల తర్వాత రక్తహీనత నుంచి ఎంత మంది బాలికలు బయటపడుతున్నారో వివరాలు సేకరిస్తారు. ప్రతి నెలా ఈ పరీక్షలు చేసి, మందులు, పౌష్టికాహారం అందివ్వడం ద్వారా రక్తహీనత లేని రాష్ట్రంగా చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. రక్తహీనత గల 5 ఏళ్ల నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు ఉపాధ్యాయుల ద్వారా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను సరఫరా చేస్తున్నారు. రక్తహీనత, సంబంధిత సమస్యలు, పౌష్టికాహారంపై గ్రామ సమావేశాల్లో ప్రభుత్వం ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా అవగాహన కల్పిస్తోంది.



ఇంట్లోనే వైద్య పరీక్షలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్

డిసెంబర్ నెలలో గర్భిణులకు రక్తహీనత పరీక్షలు ఇలా

మొత్తం 3,46,167 గర్భిణులకు రక్తహీనత పరీక్షలు	ఇందులో కేవలం 42 మంది గర్భిణులకు తీవ్ర రక్తహీనత	1,17,047 మందికి తేలికపాటి రక్తహీనత, 10,548 మందికి మోస్తరు రక్తహీనత ఉన్నట్లు గుర్తింపు	రక్తహీతన ఉన్న మొత్తం 1,27,637 మంది గర్భిణులకు అదనపు పౌష్టికాహారం, మందులు సరఫరా

జనవరి నెలలో 10 నుంచి 19 ఏళ్ల బాలికలకు రక్తహీనత పరీక్షలు ఇలా

జనవరి 25వ తేదీ వరకు 10,61,876 బాలికలకు రక్త హీనత పరీక్షలు	ఇందులో 3,44,690 మందికి తేలికపాటి రక్తహీనత	4,18,378 మంది పిల్లలకు మోస్తరు రక్తహీనత	2,938 మందికి తీవ్ర రక్తహీనత	మొత్తం 7,66,066 పిల్లలకు అదనపు పౌష్టికాహారం, మందులు సరఫరా

ఇంటి దగ్గరే పరీక్షలు చేస్తున్నారు



నేను ఇప్పుడు రెండో కాన్పులో ఆరు నెలల గర్భిణిని. నెల నెలా ఆసుపత్రికి పోవాలంటే ఆవులదట్ల ఆసుపత్రికి లేదా రాయదుర్గం వెళ్లాలి. సీఎం జగనన్న మా లాంటి వాళ్ల బాధలు తెలుసుకుని ఇంటి వద్దకే డాక్టర్లను పంపి పరీక్షలు చేయిస్తున్నారు. మా ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్నారు. సీఎం జగనన్నకు, డాక్టర్లకు చేతులెత్తి మొక్కుతున్నాము.
– కె. మహాలక్ష్మి, ఆవులదట్ల, రాయదుర్గం మండలం, అనంతపురం జిల్లా

అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యతల స్వీకారం



గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సింఘాల్

సాక్షి, అమరావతి: సీనియర్ ఐఏఎస్ అధికారి అనిల్ కుమార్ సింఘాల్ గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. 1993 బ్యాచ్‌కు చెందిన సింఘాల్ ఇప్పటి వరకు దేవదాయ శాఖ ముఖ్యకార్యదర్శిగా విధులు నిర్వహించారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను సింఘాల్ మర్యాద పూర్వకంగా కలిశారు. సింఘాల్ కేంద్రంలో అత్యంత కీలకమైన డీఓపీటీ డైరెక్టర్‌గా వ్యవహరించారు. ఏపీ భవన్ ప్రత్యేక కమిషనర్‌గా పనిచేశారు. కీలకమైన కరోనా సమయంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలు అందించి రాష్ట్ర ప్రజల మన్ననలు అందుకున్నారు. టీటీడీ ఈవోగా పలు సంస్కరణలను చేపట్టారు. విశాఖపట్నం, తూర్పు గోదావరి, మెదక్ కలెక్టర్‌గానూ, చిత్తూరు, గుంటూరు సంయుక్త కలెక్టర్‌గానూ పనిచేశారు. కేఆర్ పురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా, గద్వాల్ సబ్ కలెక్టర్‌గా ప్రజలకు సేవలందించారు. సర్వీసు తొలి రోజుల్లో నెల్లూరు, అనంతపురం ఉప కలెక్టర్‌గా వ్యవహరించారు.

291	గ్రామ కంఠం	కారం నారాయణ తండ్రి వెంకయ్య	మెరక	2-196	779.5	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకువంట గది, మట్టి గోడలు, పశువులపాక, అటక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్, ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్(టబ్)	చింత-6, జామ-1
292	గ్రామ కంఠం	కారం దరయ్య తండ్రి లక్ష్మయ్య	మెరక	1/121	594.46	ఏసి షీట్ హౌస్, ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, ఏసి షీట్ మరుగు దొడ్డు, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, అటక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్, ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్ (టబ్)	జామ-1
293	గ్రామ కంఠం	కుడియం వీరమ్మ భర్త వీరయ్య	మెరక	1/65	406.52	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	మామిడి-1
294	గ్రామ కంఠం	కుడియం లక్ష్మయ్య తండ్రి నారాయణ	మెరక	2-195	342.29	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, ఏసి షీట్ మరుగు దొడ్డు	మామిడి-1
295	గ్రామ కంఠం	కుడియం పెద లక్ష్మయ్య తండ్రి మూసలయ్య	మెరక	10/38	438.53	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు	గనుగా-1, జీడి మామిడి-4, నిమ్మ-1, జామ-1
296	గ్రామ కంఠం	పాయం రామయ్య తండ్రి రాజులు	మెరక	2/87	853.24	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పశువుల పాక, అటక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	జామ-4, మునగ-1, జల్లి-1, వేప-1, కొబ్బరి-2
297	గ్రామ కంఠం	కంటేపల్లి సత్యవతి భర్త ముత్యాలు	మెరక	2/3	398.8	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది	జామయిల్-1, వేప-1, మామిడి-1, అరటి-1, నిమ్మ-1
298	గ్రామ కంఠం	కుడియం నాగమ్మ భర్త రాముడు	మెరక	2-4	652.59	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, గోడ, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	----
299	గ్రామ కంఠం	కారం మల్లేష్ తండ్రి కన్నయ్య	మెరక	2/9	742.47	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, గోడలు, పశువుల పాక, అటక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	జామ-1, దానిమ్మ-1, మామిడి-1, నిమ్మ-1
300	గ్రామ కంఠం	కారం వెంకన్న బాబు తండ్రి కన్నయ్య	మెరక	2/6	274.48	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది	నిమ్మ-1, జామ-1, దానిమ్మ-1
301	గ్రామ కంఠం	కారటం జోగా రావు తండ్రి వీర స్వామి	మెరక	2/7	312.59	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	-----
302	గ్రామ కంఠం	కారటం వీర స్వామి తండ్రి బజారు	మెరక	2/7	312.59	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	జామ-1, టేకు-2
303	గ్రామ కంఠం	ఊకే వెంకటేష్ తండ్రి చిన్నయ్య	మెరక	2/9	786.61	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పశువుల పాక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	మామిడి-2, నిమ్మ-1
304	గ్రామ కంఠం	సున్నం పుష్ప భర్త పిచ్చయ్య	మెరక	---	469.85	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పందిరి	-----

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములోగాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య**, I.A.S.,
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

'ఫోన్'తో ఆడుకోమంటున్నారు!

82 శాతం మందిలో మానసిక సమస్యలు

- సౌరాష్ట్ర యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి
- తమ పనికి అడ్డురాకుండా పిల్లలకు ఫోన్ అలవాటు చేసిన 54% మంది తల్లులు
- క్రీడల కంటే ఫోన్‌లో గేమ్స్ ఆడటానికే 93% పిల్లలు మొగ్గు



సాక్షి, అమరావతి: తల్లిదండ్రుల వల్లే పిల్లలు స్మార్ట్ ఫోన్‌లకు అడిక్ట్ అవుతున్నారని ఓ అధ్యయనంలో తేలింది. ఏడుస్తున్నప్పుడు బుజ్జగించడానికో, పని చేస్తున్నప్పుడు అడ్డొస్తున్నారనో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్‌ఫోన్ ఇస్తున్నారని.. వారేమో క్రమంగా వాటికి అలవాటుపడిపోయి.. బానిసలైపోతున్నారని గుజరాత్‌లోని సౌరాష్ట్ర యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో వెల్లడైంది. వర్సిటీ సైకాలజీ విభాగం స్మార్ట్ ఫోన్ల వాడకం, అనర్థాలపై ఇటీవల ఓ అధ్యయనం నిర్వహించింది. తాము పని చేసుకుంటున్నప్పుడు అడ్డురాకుండా ఉండాలని 54 శాతం మంది తల్లులు తమ పిల్లలకు ఫోన్లు ఇస్తున్నట్లు ఈ అధ్యయనంలో తేలింది. స్మార్ట్ ఫోన్ వినియోగానికి అలవాటుపడిన ఆ పిల్లలు.. క్రమంగా బానిసలుగా మారినట్టు గుర్తించారు. మరోవైపు 82 శాతం మంది పిల్లలు తల్లిదండ్రుల నుంచి ఫోన్‌ను డిమాండ్ చేస్తున్నట్టు వెల్లడైంది. 78 శాతం మంది అయితే ఫోన్ చూస్తూనే భోజనం తింటున్నారని తేలింది. ఒకవేళ ఫోన్ ఇవ్వకపోతే తినకుండా మొండికేస్తున్నట్లు గుర్తించింది.

అతిగా వాడకంతో పిల్లల్లో వచ్చే సమస్యలు

స్మార్ట్‌ఫోన్లను అతిగా ఉపయోగించడం వల్ల పిల్లలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని అధ్యయనం వెల్లడించింది. కోపం, ఆనందం వంటి భావోద్వేగాలను అదుపులో పెట్టుకోలేకపోవడం, ఏకాగ్రత కోల్పోవడం.. నిద్రలేమి, ఆహారం సరిగా తీసుకోకపోవడం, శారీరక బలహీనత, దృష్టి సంబంధిత అనారోగ్యాలు.. నరాలు దెబ్బతినడం.. చేతివేళ్ల కీళ్లు త్వరగా అరిగిపోవడం, వెన్నెముక సంబంధిత సమస్యలు, మెడ నొప్పులు. బాహ్య, వాస్తవిక ప్రపంచంపై విముఖత, ఒంటరితనానికి అలవాటుపడటం వంటి సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొంది.

నిద్రలోనూ ఫోన్ గోలే..

అతిగా స్మార్ట్‌ఫోన్‌కు బానిసలైన 64 శాతం మంది పిల్లలైతే నిద్రలో కూడా ఆన్‌లైన్ గేమ్స్, ఫోన్ గురించే కలవరిస్తున్నట్లు తేలింది. 73 శాతం మంది స్కూళ్లకు వెళ్లిన సమయంలో ఫోన్‌ను మిస్ అవుతున్నట్టు, స్క్రీన్ ప్రభావంతో 77 శాతం మందిలో సగటు నిద్ర వేళలు తగ్గిపోగా, 83 శాతం మంది కంటి చూపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని వెల్లడైంది. 67 శాతం మంది చూపు, 82 శాతం మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నట్టు పసిగట్టారు. 93 శాతం మంది ఔట్‌డోర్ కంటే ఫోన్‌లో గేమ్స్ ఆడటానికి పిల్లలు మొగ్గు చూపుతున్నారని సైకాలజీ విభాగాధిపతి యోగేష్ చెప్పారు. తమ అధ్యయనంలో అసలు ఫోన్ స్క్రీన్ చూడనిదే అన్నం ముద్ద ముట్టకపోవడంతో పాటు, హోమ్ వర్క్ కూడా చేయని ఒక పిల్లాడిని చూసినట్లు ఆయన తెలిపారు. పిల్లవాడు ఆ స్థాయిలో ఫోన్‌కు బానిసవ్వడంతో తల్లిదండ్రులు ఇప్పుడు బాధపడుతున్నారని పేర్కొన్నారు.

తల్లిదండ్రుల్లో మార్పు ముఖ్యం

చిన్న పిల్లలు స్మార్ట్ ఫోన్‌లకు బానిసలవ్వడానికి తల్లిదండ్రులే కారణం. సాధారణంగా ఇంట్లో పెద్దలు ఏం చేస్తారో పిల్లలు కూడా వాటిని అనుసరిస్తారు. అందువల్ల పేరెంటింగ్‌లోనే మార్పులు రావాలి. చిన్న పిల్లలున్న తల్లిదండ్రులు సాధ్యమైనంత వరకు ఇంట్లో స్మార్ట్ ఫోన్ వినియోగం తగ్గించాలి. రాత్రి పూట బెడ్‌రూమ్‌కు బయటే ఫోన్‌లను వదిలేయాలి. అతి వినియోగంతో వచ్చే దుష్ప్రభావాలను వివరంగా వారికి తెలియజేయాలి. అవుట్ డోర్ గేమ్స్ వైపు వారి దృష్టిని మరల్చాలి. పుస్తకాల్లో కథలు చదివి వినిపించడం, నీతి కథలు చెప్పడం చేస్తుండాలి.
– డాక్టర్ ఇండ్ల విశాల్ రెడ్డి, చిన్నపిల్లల మానసిక వైద్యుడు, విజయవాడ

(Vవ పేజీ తరువాయి..)

558	గ్రామ కంఠం	[illegible]	[illegible]	1-677	1808.160	[illegible]	-----
559	గ్రామ కంఠం	[illegible]	[illegible]	3-93/1	2047.950	[illegible]	-----
560	గ్రామ కంఠం	[illegible]	[illegible]	----	1666.150	[illegible]	-----
561	గ్రామ కంఠం	[illegible]	[illegible]	----	8263.350	[illegible]	-----
562	గ్రామ కంఠం	[illegible]	[illegible]	----		[illegible]	-----

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములోగాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య**, I.A.S.,
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. No.C1/239/2021

ఫారం నెం.VII

Dt: 23-01-2023

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్‌రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

[illegible]

రూఢీ ప్రకటన

[illegible]

షెడ్యూల్

గ్రామం : గోపన్నగూడెం | మండలం : కుక్కునూరు

వరుస సంఖ్య	ఆ.సర్వే నెం.	రైతు పేరు / తండ్రి/భర్త పేరు	భూమి రకము	డోర్ నెం	విస్తీర్ణం (Sq.ft)	ఇందుగల కట్టడములు	చెట్ల వివరములు
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

(మిగతా IXవ పేజీలో...)

సాక్షి
పశ్చిమగోదావరి
ఆదివారం । 5 । ఫిబ్రవరి । 2023



నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల: చినవెంకన్న నిత్యాన్నదాన ట్రస్టుకు కామినేని నాగరాజు, శేషారత్నం దంపతులు (ఉంగుటూరు మండలం వేమండ) రూ.1,25,000ను విరాళంగా అందజేశారు.



సంప్రోక్షణ

భీమవరం(ప్రకాశంచౌక్): పంచారామక్షేత్రం సోమేశ్వర జనార్దనస్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ధైర్యలక్ష్మీ నమోస్తుతే



భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మవారి ఆలయ 59 వార్షిక మహోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారిని ధైర్యలక్ష్మిగా అలంకరించారు.

న్యూస్‌రీల్

ఆర్టీసీలో సమూల మార్పులు



పల్లె వెలుగు బస్సును ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు అర్బన్: ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీని ప్రక్షాళన చేసి సమూల మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో రెండు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తీసుకువచ్చిన మార్పులు అభినందనీయమన్నారు. అద్దె బస్సులను ప్రారంభించిన అనంతరం కొద్దిదూరం వాటిలో ప్రయాణించారు. డిపో మేనేజర్ పీఎస్‌వీఎం సత్యనారాయణమూర్తి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు మండల అధ్యక్షుడు పోలేపల్లి వెంకట ప్రసాద్ (పీబీఆర్), ఇల్లింద్రపర్రు సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, వావిలాల సరళాదేవి, నత్తా కృష్ణవేణి, పొట్ల సురేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

పెంటపాడు: ఏపీ సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు పెంటపాడు డీఆర్ గోయంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఎం.శ్యాంబాబు శనివారం తెలిపారు. చాగల్లు మండలం బ్రాహ్మణగూడెంలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో కె.ఆనంద్‌పాల్, కె.శ్యామ్, ఎస్.దేవీపూజిత, ఏలూరు ఏఎస్ఆర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో జీఎస్ఎస్ చైతన్యరెడ్డి (హైజంప్), ఎస్.ఎలీషా (పరుగు)లో ప్రతిభ కనబర్చారన్నారు. వీరిని ఎన్‌సీసీ అధికారి ఎం.ప్రేమ్‌సాగర్, ఎన్ఎస్ఎస్ అధికారి విజయ్ బాబు, అధ్యాపకులు అభినందించారు.

భళా బాలోత్సవం



తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పత్రం అందుకుంటున్న బాలోత్సవం నిర్వాహకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక సీఆర్ఆర్ పబ్లిక్ స్కూల్‌లో హేలాపురి బాలోత్సవం 3వ పిల్లల సంబరాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 60 రకాల సాంస్కృతిక, అకడమిక్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. జానపద నృత్యం, విచిత్ర వేషధారణ, కోలాటం, శాస్త్రీయ నృత్యం, దేశభక్తి గీతాలాపన, లఘు నాటిక, ఏకపాత్రాభినయం, క్విజ్, తెలుగులో మాట్లాడటం, కథ చెప్పడం, వక్తృత్వం, చిత్రలేఖనం వంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1,000 మందికి పైగా విద్యార్థులు 'పాడుదామా స్వేచ్ఛగీతం' అనే దేశభక్తి గీతాన్ని ఒకేసారి ఆలపించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. బాలోత్సవం ఆహ్వాన సంఘ నాయకులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకులు సర్టిఫికెట్, మెడల్‌ను అందజేశారు. బాలోత్సవంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నగరంలో సందడి కనిపించింది.

7 నుంచి ఫార్మటివ్ పరీక్షలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈనెల 7వ తేదీ నుంచి 10 వరకు 3వ ఫార్మటివ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏలూరు డీఈఓ ఎంవీ అవధాని ఓ ప్రకటనలో తెలిపారు.



రాజు యాదవ్ చిత్రంలోని ఓ సన్నివేశంలో..

గెటప్.. హాస్యంలో టాప్

- సరదాగా చేసిన కామెడీ నటుడిని చేసింది
- జూనియర్ కమలహాసన్‌గా గుర్తింపు
- సినిమాల్లో రాణిస్తున్న కాళింగగూడెం యువకుడు
- విభిన్న పాత్రలతో గెటప్ శ్రీనుగా ఆకట్టుకుంటూ..

కళారంగంపై మక్కువ.. హాస్యంలో వినూత్న పంథా.. వైవిధ్య గెటప్‌లతో నటన.. అతడికి సినిమా అవకాశాలు తెచ్చిపెట్టింది.. చిన్నతనం నుంచి సరదాగా చేసిన కామెడీ నటుడిగా నిలబెట్టింది.. వలస కుటుంబంలో పుట్టి తల్లిదండ్రులతో కలిసి కూలి పనులకు వెళ్లిన యువకుడు వెండితెరపై క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రాణిస్తున్నాడు. అతడే ఆకివీడు మండలం కొల్లేరు తీర గ్రామమైన కాళింగగూడెంకు చెందిన బొడ్డుపల్లి శ్రీనివాస్ ఉరఫ్ గెటప్ శ్రీను. బుల్లితెర నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ సినీ రంగంలో అవకాశాలు దక్కించుకుంటున్నాడు.

SUNDAY SPECIAL

కూలీ కుటుంబం నుంచి వెండితెర వెలుగుల్లోకి..



ఆకివీడులో సత్కారం అందుకుంటూ.. (ఫైల్)

ఆకివీడు : శ్రీకాకుళం నుంచి వలస కూలీలుగా కాళింగగూడెం వచ్చిన బొడ్డుపల్లి రామస్వామి, దాలమ్మ దంపతుల కుమారుడు గెటప్ శ్రీను. గ్రామంలోని పంట కాలువ పక్కన చిన్న పూరింట్లో అతడి బాల్యం గడిచింది. సిద్ధాపురం హైస్కూల్‌లో పదో తరగతి వరకు, దుంపగడప ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదివాడు. తల్లిదండ్రులతో కలిసి కూలి పనులకు వెళ్లేవాడు. చిన్నతనం నుంచి హాస్యధోరణితో ఉండే శ్రీను తోటి కూలీల మాటలను, నడకను అనుకరిస్తూ హాస్యం పండించేవాడు. తన హావభావాలతో నవ్విస్తూ అందరినీ ఆకట్టుకునేవాడు. పాఠశాలలో, కళాశాలలో, స్నేహితుల వద్ద అతడు సరదాగా చేసిన కామెడీ



కుటుంబ సభ్యులతో బొడ్డుపల్లి శ్రీనివాస్ (గెటప్ శ్రీను)

హాస్యనటుడిని చేసింది. చిన్నతనం నుంచి డ్యాన్స్‌లోనూ ప్రతిభ కనబర్చేవాడు. చిరంజీవిపై అభిమానంతో సినిమాల్లో రాణించాలని కలలుగన్నాడు.

యాంకర్ నుంచి హీరో వరకూ.. ఇంటర్‌తో చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టిన గెటప్ శ్రీను యాంకర్‌గా బుల్లితెరలోకి ప్రవేశించి అనంతరం పలు కార్యక్రమాలు, టీవీ షోలు, స్టేజ్ షోల్లో రాణించాడు. తరచూ హాస్యం, విభిన్న గెటప్‌లతో ఆకట్టుకుంటూ గెటప్ శ్రీనుగా, జూనియర్ కమల్‌హాసన్‌గా పేరు తెచ్చుకున్నాడు. సినీ హాస్యనటుడు వేణు సహకారంతో తెలుగబ్బాయి చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమయ్యాడు. ఇస్మార్ట్ శంకర్, రంగస్థలం, లైగర్, గాడ్‌ఫాదర్, జాంబిరెడ్డి, పొలిమేర తదితర 70 చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించాడు. ప్రస్తుతం అతడు నటిస్తున్న భోళాశంకర్ తదితర చిత్రాలు నిర్మాణ దశలో ఉన్నాయి. అలాగే రాజు యాదవ్ చిత్రంలో హీరోగా నటనతో మెప్పించాడు.

బోరు కొట్టించకుండా.. గెటప్ శ్రీను కళారంగంలో రాణిస్తూ ఆర్థికంగా స్థిరపడి హైదరాబాద్‌లో సెటిల్ అయ్యాడు. అందరూ నటిస్తారని, అందుకు భిన్నంగా, మనసును హత్తుకునేలా నటించాలన్నదే తన లక్ష్యమని గెటప్ శ్రీను చెబుతున్నాడు. బుల్లితెరపై బోరు కొట్టించకుండానే వెండి తెరపై ప్రేక్షకుల్ని రంజింపజేస్తున్నానని, సినిమాల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగడమే తన లక్ష్యమని అంటున్నాడు. తరచూ గెటప్ శ్రీను స్వగ్రామం కాళింగగూడెం వస్తుంటాడు. స్థానికంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. జిల్లాలో పలు కార్యక్రమాల్లో సత్కారాలు కూడా అందుకున్నాడు.

● సంక్షేమ సంబరం



తాడేపల్లిగూడెం రూరల్: నీలాద్రిపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

వేగంగా రహదారుల అభివృద్ధి

కలెక్టర్ ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరంలో రహదారులను వేగంగా అభివృద్ధి చేసేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం కలెక్టర్, మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా ఆమె అభివృద్ధి పనులపై సమీక్షించారు. మున్సిపల్ అధికారులు సమన్వయంతో పట్టణాభివృద్ధికి కృషిచేయాలన్నారు. కనెక్టింగ్ రోడ్లను అభివృద్ధి చేసేలా ఆలోచించాలన్నారు. ముఖ్యంగా జువ్వలపాలెం రోడ్డు, డీఎన్నార్ కాలేజీ రోడ్డు, కలెక్టరేట్ రోడ్ల పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ సక్రమంగా పనిచేయకుంటే మరొకరికి పనులు అప్పగించాలన్నారు. మున్సిపాలిటీలో అమృత్ పథకం పనులు వేగంగా పూర్తి చేసి, ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చి ట్రయిల్ రన్ నిర్వహించాలని సూచించారు. డ్రెయినేజీ వ్యవస్థ, చెత్త తరలింపు వాహనాలు, పెండింగ్ పనులపై



భీమవరం కలెక్టరేట్‌లో మున్సిపల్ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ, పబ్లిక్ హెల్త్ పబ్లిక్ హెల్త్ ఈఈ పి. త్రినాథరావు, టౌన్‌ప్లాన్ ఏసీపీ గౌరు, టీపీఓ సర్వేశ్వరరావు, డీఈ రాజారావు పాల్గొన్నారు.

సాహస బాలికకు సత్కారం

ప్రమాదాలు జరిగినప్పుడు ధైర్యంతో క్షతగాత్రులను రక్షించడం సాహసమని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సాహస బాలిక పోతప్రగడ వినూత్నను అభినందించి సత్కరించారు. ఆలపాడులో జరిగిన బస్సు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థుల ప్రాణాలు కాపాడిన వినూత్న సాహసం స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులు వినూత్నను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చెరుకువాడ రంగసాయి, వినూత్న తల్లిదండ్రులు రమేష్ బాబు, లక్ష్మీప్రసన్న తదితరులు ఉన్నారు.

క్షీరారామంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయాన్ని (క్షీరారామం) శనివారం హైకోర్టు న్యాయమూర్తి సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్ సందర్శించారు. ముందుగా ఆయనకు ఆలయ అధికారులు మర్యాదపూర్వక స్వాగతం పలికారు. క్షీరారామలింగేశ్వరస్వామి, జనార్దన స్వామి, లక్ష్మీపార్వతి అమ్మవార్లను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆయనకు అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈఓ యాళ్ల సూర్యనారాయణ శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం న్యాయమూర్తి మానవేంద్రనాథ్‌రాయ్ అక్కడి నుంచి బయలుదేరి పట్టణంలోని మారుతి థియేటర్ వద్దకు వెళ్లి అక్కడ కొంతసేపు వేచి ఉన్నారు. తదుపరి పట్టణ కోర్టును పరిశీలించారు. అక్కడి నుంచి స్థానిక యడ్లబజారు సెంటర్‌లో కొలువైన



న్యాయమూర్తి మానవేంద్రనాథ్‌రాయ్‌ని ఆశీర్వదిస్తున్న అర్చకులు

పంచముఖ ఆంజనేయస్వామిని దర్శించారు. జిల్లా జడ్జి పురుషోత్తంకుమార్, నరసాపురం పదో అదనపు జిల్లా జడ్జి విజయదుర్గ, నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు, స్థానిక జడ్జిలు ఎస్.ఉషాలక్ష్మీకుమారి, పి.భానుసాయి, తహసీల్దార్ నాగదేవి ఆయన వెంట ఉన్నారు.

పెళ్లికి పది రోజులు ఉండగా..

ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగి ఆత్మహత్య

ద్వారకాతిరుమల: ఏం కష్టం వచ్చిందో తెలియదు గానీ.. తన పెళ్లికి ఇంకా పది రోజులు మాత్రమే సమయం ఉండగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న



హరీష్‌బాబు (ఫైల్)

ఘటన పంగిడిగూడెంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఇంటి పుష్పవతి నాల్గో కుమారుడు హరీష్‌బాబు (33) ఢిల్లీలోని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం చేస్తున్నారు. అతడికి ఇటీవల పెళ్లి నిశ్చయమైంది. సంక్రాంతికి ఇంటికి వచ్చిన హరీష్‌బాబు అప్పటినుంచి ఇక్కడే ఉంటూ పెళ్లి పనులు చూసుకుంటున్నారు. ఈనెల 16న వివాహం జరగాల్సి ఉండగా శనివారం పెళ్లి బట్టలు కొనేందుకు తల్లితో కలిసి ఏలూరు వెళ్లాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఉదయం అతడు ఇంట్లోని ఓ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నారు. కొద్దిసేపటికి తల్లి వచ్చి తలుపు తట్టగా హరీష్‌బాబు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చి కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగలగొట్టగా హరీష్‌బాబు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించారు. కిందకు దింపి చూడగా అప్పటికే అతడు మృతి చెందాడు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై టి.సుధీర్ చెప్పారు.

వల్లూరుపల్లిలో పారిశుధ్య చర్యలు



బ్లీచింగ్ చల్లుతున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్

పెంటపాడు: 'పారిశుధ్యం అధ్వానం' శీర్షికన 'సాక్షి'లో ప్రచురించిన వార్తకు అధికారులు శనివారం స్పందించారు. వల్లూరుపల్లి గ్రామంలోని పలు ప్రాంతాల్లో సర్పంచ్ రామస్వామి, కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో సిబ్బంది డ్రెయిన్లను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. ముదునూరు పీహెచ్‌సీ డాక్టర్ ఎస్వీ రమణ ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ సిబ్బంది వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. రక్తనమూనాలు సేకరించి, వ్యాధుల నివారణకు మందులు అందించారు. డ్రెయిన్లలో మురుగు పారేందుకు గ్రామంలోని మూడు ప్రాంతాల్లో తూరలు ఏర్పాటుచేయనున్నట్టు కార్యదర్శి తెలిపారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు వరం

- ఏడాదంతా జీతమిచ్చేలా ఉత్తర్వులు
- జిల్లాలో 250 మందికి మేలు

సాక్షి, భీమవరం: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకు మంచిరోజులు వచ్చాయి. అరకొర వేతనాలతో, ఏడాదికి 10 నెలల జీతంతో ఇబ్బందులు పడుతున్న వీరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరం ఇచ్చారు. ఏడాదికి 12 నెలలపాటు జీతమివ్వాలని ఉత్తర్వులు జారీ చేయడంతో కాంట్రాక్ట్ అధ్యాపకుల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 3,629 మంది కాంట్రాక్టు లెక్చరర్లు పనిచేస్తుండగా జిల్లాలోని 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సుమారు 250 మంది ఉన్నారు. గత ప్రభుత్వాలు వీరికి నెలకు రూ.18 వేల జీతాన్ని ఏడాదికి 10 నెలలు మాత్రమే ఇచ్చేవి. వేసవి సెలవుల్లో జీతాలు లేకపోవడంతో వీరంతా తీవ్ర అవస్థలు పడేవారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వీరి జీతాన్ని నెలకు రూ.37,100కు పెంచారు. గతేడాది జనవరిలో పీఆర్సీ పెంచడంతో వీరి జీతం మరో



పాలకొల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాబోధన చేస్తున్న దృశ్యం

రూ.20 వేలు పెరిగింది. దీంతో ప్రస్తుతం వీరంతా నెలకు రూ.57,100 అందుకుంటున్నారు. అలాగే ఏడాదికి 10 నెలలు మాత్రమే జీతాలందుకుంటున్న వీరికి ప్రస్తుత విద్యాసంవత్సరంలో 12 నెలలకు జీతాలిచ్చేలా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ ఇటీవల ఉత్తర్వులు జారీచేశారు. పూర్తిస్థాయిలో జీతాలందుకోనున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ లెక్చరర్లు మరింత కష్టపడి మెరుగైన విద్యాబోధన చేసే అవకాశముందని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ పేద విద్యార్థుల పాలిట దేవుడిగా చర్యలు తీసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం నిర్ణయం భేష్

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఏడాదికి 12 నెలలూ జీతాలిచ్చేలా సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం సంతోషదాయకం. గతంలో అరకొర జీతాలతో చాలా ఇబ్బంది పడ్డాం. ప్రభుత్వం 12 నెలలకు జీతాలివ్వనున్నట్లు ప్రకటించడం మాలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

– బీజే గాంధీ, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

జీతం రూ.57 వేలకు పెరిగింది

గతంలో నెలకు రూ.18 వేల జీతానికి పనిచేశాం. అది కూడా ఏడాదికి 10 నెలలు మాత్రమే ఇచ్చేవారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత జీతం రూ.57 వేలకు పెరిగింది. అలాగే ఏడాదంతా జీతాలిచ్చేలా నిర్ణయం తీసుకోవడం హర్షణీయం.

– జి.శ్యామ్‌కుమార్, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

శ్రీవారిని దర్శించుకున్న సినీ దర్శకుడు బాబి


శ్రీవారి ఆలయంలో ప్రదక్షిణలు చేస్తున్న బాబి

ద్వారకాతిరుమల: మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య సినిమా మంచి కలెక్షన్లతో దూసుకెళ్తోందని ఆ చిత్ర దర్శకుడు కొల్లి బాబి అన్నారు. ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని శనివారం సందర్శించి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో పండితుల నుంచి వేద ఆశీర్వచనాన్ని పొందారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శ్రీవారి ఆలయాన్ని దర్శించడం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. వాల్తేరు వీరయ్య సినిమాకు రూ.250 కోట్ల కలెక్షన్లు వచ్చాయన్నారు. రీఎంట్రీ తరువాత చిరంజీవికి బిగెస్ట్ హిట్ చిత్రం ఇదేనన్నారు. భవిష్యత్తులో పవన్‌కల్యాణ్‌తో సినిమా చేస్తానన్నారు.

రసవత్తరంగా ఎస్‌పీఎల్ మ్యాచ్‌లు

సాక్షి, భీమవరం: 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) క్రికెట్ పోటీలు మూడో రోజు శనివారం రసవత్తరంగా సాగాయి. ప్రొఫెషనల్ క్రికెటర్లకు ఏ మాత్రం తీసిపోకుండా అటు బ్యాటింగ్‌తోపాటు ఇటు బౌలింగ్‌లోనూ క్రీడాకారులు మెరుస్తున్నారు. మొదటి మ్యాచ్‌లో తణుకు ఎస్‌సీఐఎం డిగ్రీ అండ్ పీజీ కళాశాల, వీరవాసరం ఎస్ఎంబీటీ అండ్ ఏవీ కళాశాల జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన తణుకు జట్టు 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. అనంతరం వీరవాసరం డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 82 పరుగులు మాత్రమే చేయగలిగింది. 14 పరుగుల తేడాతో తణుకు ఎస్‌సీఐఎం డిగ్రీ అండ్ పీజీ కళాశాల జట్టు విజయం సాధించింది. 47 పరుగులతో బి.వీరవెంకటేశ్వరరావు తణుకు కళాశాల జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.



తొలి మ్యాచ్ విజేత తణుకు ఎస్‌సీఐఎం డిగ్రీ కళాశాల జట్టు, 47 పరుగులు చేసిన వెంకటేశ్వరరావు


రెండో మ్యాచ్ విజేత రామచంద్ర కళాశాల

రెండో మ్యాచ్ రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఏలూరు, ఏలూరు సెయింట్ విన్సెంట్ డీపాల్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన రామచంద్ర కళాశాల జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. ప్రత్యర్థిని కట్టుదిట్టమైన బౌలింగ్‌తో 32 పరుగులకే ఆలౌట్ చేసింది. అనంతరం 4.1 ఓవర్లలో కేవలం ఒక వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి 9 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది.

మూడో మ్యాచ్‌లో సర్ సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఏలూరు, ఆదిత్య డిగ్రీ కళాశాల భీమవరం జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన సీఆర్ రెడ్డి కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 129 భారీ స్కోరు సాధించింది. అనంతరం పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టును 31 పరుగులకే కట్టడి చేసి, 98 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది.


మూడో విజేత సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల జట్టు


నాలుగో మ్యాచ్ విజేత విష్ణు కళాశాల జట్టు

నాలుగో మ్యాచ్‌లో శ్రీ విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భీమవరం, ఎస్‌వీఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిడదవోలు జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన విష్ణు కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 119 స్కోరు నమోదు చేసింది. అనంతరం నిడదవోలు జట్టును 40 పరుగులకే పరిమితం చేసి విజయాన్ని అందుకుంది.

జయశ్రీ గ్రూప్స్ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న స్వాత్మానందేంద్ర సరస్వతి

రావులపాలెం: కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో జయశ్రీ గ్రూప్స్ ముందుచూపు అభినందనీయమని విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ అన్నారు. ఊబలంక రోడ్డులో జయశ్రీ గ్రూప్స్ రాష్ట్ర కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. జయశ్రీ గ్రూప్స్ సభ్యులకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, రాజానగరం, పి.గన్నవరం, గోపాలపురం ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, కొండేటి చిట్టిబాబు, తలారి వెంకట్రావు, రాజమహేంద్రవరం నగరాభివృద్ధి సంస్థ (రుడా) చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి అభినందనలు తెలిపారు. ఈవీట్రిక్, ఐటమీ, మెగాట్రాన్ కంపెనీలతో కలసి రాష్ట్రంలో 639 షోరూములు, 3,569 చార్జింగ్ స్టేషన్లు ప్రారంభిస్తున్నామని జయశ్రీ గ్రూప్స్ నిర్వాహకులు తెలిపారు. త్వరలో రాష్ట్రంలో ప్రతి 20 కిలోమీటర్లకు ఒక చార్జింగ్ స్టేషన్ ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండీలు మనోజ్‌పాటిల్, జి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

క్రికెట్ బుకీ అరెస్టు


నిందితుడు కిశోర్, స్వాధీనం చేసుకున్న పరికరాలతో సీఐ గీతారామకృష్ణ

కాళ్ల: జక్కరంలో క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్న ఓ క్రికెట్ బుకీని శనివారం అరెస్టు చేసినట్లు ఆకివీడు సీఐ గీతా రామకృష్ణ చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జక్కరం గ్రామంలో శివాలయం వద్ద ఉన్న ఒక ఇంట్లో నంద్యాల కిశోర్ అనే వ్యక్తి ఆస్ట్రేలియాలో జరిగే బిగ్ బాష్ టి-20 మ్యాచ్‌కు సంబంధించి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. దీనిపై ఎస్పీ యు.రవిప్రకాష్‌కు అందిన సమాచారం మేరకు భీమవరం డీఎస్పీ శ్రీనాథ్ ఆదేశాల మేరకు కాళ్ల పోలీసులతో కలిసి జక్కరంలో కిశోర్ ఇంటిపై దాడి చేశామన్నారు. ఈ దాడిలో ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న కిశోర్‌ను అదుపులోకి తీసుకుని, అతని నుంచి ల్యాప్‌టాప్, టీవీ, నాలుగు సెల్‌ఫోన్లు రూ.700 నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఇరు వర్గాలపై కేసులు.. 11 మంది అరెస్టు

టి.నర్సాపురం: పొలం తగాదాలో గొడవపడిన ఇరువర్గాలకు చెందిన 11 మంది గిరిజనులను శనివారం అరెస్ట్ చేసి చింతలపూడి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై కె.సతీష్‌కుమార్ చెప్పారు. గట్టుగూడెంలో గత ఏడాది నవంబర్ 23న పొలం వివాదంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో రెండు వర్గాలకు చెందిన 20 మంది గిరిజనులకు గాయాలయ్యాయి. రెండువర్గాల ఫిర్యాదులపై అప్పట్లో కేసులు నమోదు చేశారు. ఆయా కేసుల్లో ఇరువర్గాలకు చెందిన 11 మందిని అరెస్టు చేయగా మిగిలిన వారిని అరెస్టు చేయాల్సి ఉంది. ఈ కేసుల్లో ఒకవర్గానికి చెందిన రవ్వ మోహన్‌రావు, రవ్వ దుర్గారావు, పూన్నెం శివ, తొట్టి నరసింహారావు, తొట్టి వెంకన్నబాబు, సోయం అర్జున్‌రావులను, మరోవర్గంలోని పూణెం నాగేశ్వరరావు, పూణెం వీరాస్వామి, పూణెం కన్నారావు, పూణెం అప్పారావు, పూణెం వెంకటేశ్వరరావులను అరెస్ట్ చేసి కోర్టుకు పంపినట్లు వివరించారు.

కేంద్ర బడ్జెట్‌లో చేనేతకు తీవ్ర అన్యాయం

ఏలూరు (టూటౌన్): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేతకు తీవ్ర అన్యాయం జరిగిందని చేనేత కార్మిక సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు.. దేశంలో 77 లక్షల మందికి జీవనాధారంగా ఉన్న చేనేత పరిశ్రమకు 2023-24 బడ్జెట్‌లో కేవలం రూ.200 కోట్లు కేటాయించడం సరికాదన్నారు. గతంలో జాతీయ చేనేత బోర్డు ద్వారా పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి నిధులు ఖర్చు పెట్టేవారని, ఇప్పుడు జాతీయ చేనేత బోర్డును కూడా రద్దు చేయడం దారుణమన్నారు. చేనేత సమగ్రాభివృద్ధికి, క్లస్టర్ పథకానికి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు.

క్లుప్తంగా

బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి



గూడ్స్ షెడ్డు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు, కార్మికులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఏమాత్రం ఉపయుక్తంగా లేదని సీపీఎం మండల కమిటీ కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి అన్నారు. గూడెంలో శనివారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి, జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయింపులు లేవన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరం అన్నారు. వెనుకబడ్డ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు, రైల్వే జోన్‌లు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, దుగ్గిరాల పోర్టు, పోలవరం ప్రాజెక్టు హామీలు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి సాయి రెడ్డి, అడప ఆంజనేయులు, పి.దుర్గా, ధనలక్ష్మి, గంగరాజు, కోదండరామిరెడ్డి, సుబ్బిరెడ్డి, నారాయణ, కృష్ణ, నాని, కృష్ణ, పుత్రయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వెళ్లి... పింఛన్ అందజేసి..



విజయవాడలో పింఛను సొమ్మును అందజేస్తున్న వలంటీర్ రవికుమార్

తణుకు అర్బన్: పట్టణంలోని 4వ వార్డుకు చెందిన వలంటీర్ రవికుమార్ విజయవాడలో వైద్య సేవలు పొందుతున్న వృద్ధుడికి పింఛన్ అందజేసి ఆదర్శంగా నిలిచారు. విషయం తెలుసుకున్న వలంటీర్ విజయవాడ నాగార్జున హాస్పిటల్‌కు వెళ్లి పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు వలంటీర్‌ను ప్రత్యేక అభినందనలు తెలిపారు.


తేతలిలో ఘనంగా గోగులమ్మ జాతర



అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం తేతలి గ్రామంలో గోగులమ్మ జాతర మహోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలను మంత్రి కారుమూరి పరిశీలించి మాట్లాడారు. తేతలి గోగుమ్మ జాతర మహోత్సవాల సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారికి రెండు వైపులా రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణలు చేయడంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన కళా బృందాల ప్రదర్శనలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులతో పాటు తేతలి పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

క్యాంపస్ సెలక్షన్స్‌లో శశి పూర్వ విద్యార్థిని ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న శశి కళాశాల యాజమాన్యం

తణుకు టౌన్: తణుకు శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పూర్వ విద్యార్థిని ఆకుల దోదీప్యశ్రీ ప్రతిష్టాత్మక మల్టీనేషనల్ కంపెనీలో రూ. 9 లక్షల వార్షిక వేతనంతో క్యాంపస్ సెలక్షన్స్‌లో ఎంపికైనట్లు శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాల కృష్ణ తెలిపారు. ప్రస్తుతం దోదీప్యశ్రీ తంజావూరులోని కంప్యూటర్ ఇంజినీర్‌గా చదువుతూ స్పైడర్ ఎలక్ట్రానిక్స్ సంస్థ నిర్వహించిన కాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ విద్యార్థినీ 2016–17 విద్యా సంవత్సరంలో తణుకులోని శశి ఇంగ్లీష్ మీడియంలో డేస్కాలర్‌గా చేరి అనంతరం ఇక్కడే ఇంటర్ విద్యను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని శశి విద్యా సంస్థల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రాంతి సుధ, క్యాంపస్ ఇన్‌చార్జి నిమ్మగడ్డ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ నల్లూరి రాఘవేంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ వెలగల సత్యనారాయణరెడ్డి తదితరులు విద్యార్థినిని సత్కరించారు.

గృహ సారథులే విజయ సారథులు

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



శిక్షణా సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : గృహ సారథులే రేపటి విజయ సారథులని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా పట్టణ విభాగం గృహ సారథులకు, వలంటీర్లకు శిక్షణా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిశీలకులు మైబాబు మాట్లాడుతూ గృహసారథులు ప్రతి ఇంటిలోని గృహస్తులను కలిసి ప్రతిపక్షాల కుట్రలు, వారి పాలనలోని వైఫల్యాలను తెలియజేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా వారికి అందిన లబ్ధిని వివరించాలన్నారు. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ మహానేత వైస్ రాజశేఖరరెడ్డి హయాంలో తాను ఎమ్మెల్యేగా తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని రూ. 800 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. తనకు ముందుగా, తన అనంతరం వచ్చిన ఎమ్మెల్యేలు పట్టణ అభివృద్ధికి చేసిందేమీలేదని చెప్పారు. వైఎస్సార్ తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో తిరిగి తాను పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ మున్ముందు కూడా అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలిపించాలని...అందుకు మీరంతా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో పోటీ పేదవాడికీ.. పెత్తందారీ వ్యవస్థ మధ్య జరుగుతోందన్నారు. పేదవాడు గెలవాలంటే మళ్లీ జగన్‌కు విజయాన్ని అందించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు 612 హామీలిచ్చి...ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసగించారన్నారు. పార్టీ విజయానికి సైనికులా పనిచేయాలని కోరారు. రెండేళ్ల అనుభవంతో వలంటీర్లు ప్రతిపక్షాల వైఖరి, జగన్ పాలన విధానాలపై పూర్తి అవగాహనతో ఉన్నారన్నారు. వలంటీర్ల సహకారంతో గృహసారథులు అవగాహన చేసుకోవాలని తెలిపారు. 2024 ఎన్నికల్లో జగన్ ఏర్పాటు చేసిన వ్యవస్థలే ముఖ్యపాత్ర వహిస్తాయన్నారు. వైఎస్సార్‌సీపీ అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా గృహసారథులు, వలంటీర్లు ముందుకు సాగాలని వారికి అవసరమైన సమయంలో తనను సంప్రదించాలని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రి భాస్కరరావు, వెలనాటి సత్తిబాబు, బోళం రామలక్ష్మి, రమణ, శిరిగినీడి విజయకృష్ణ, రాజా త్రినాథ్, సగర కార్పొరేషన్ డైరెక్టర్ కర్నాటి కన్నయ్య, నాయా బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నాల గౌరీ గణపతి, కొలుకులూరి ధర్మరాజు, ముప్పిడి సంపత్‌కుమార్, మానుకొండ వెంకటేశ్వరరావు, యజ్జల రాంబాబు, చింతకాయల సత్యనారాయణ, అడ్డాల నర్సింహరావు తదితర నాయకులు, కార్యకర్తలు, ఆయా వార్డుల గృహసారదులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వరాల వెంకన్న ఆలయంలో విశేష పూజలు



అత్తిలి మండలం ఈడూరులో విశేష అలంకరణలో వరాల వెంకటేశ్వరస్వామి

అత్తిలి: ఈడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీవరాల వెంకటేశ్వరస్వామివారికి శనివారం విశేష పూజలు జరిపారు. వేకువ జామున సుప్రభాత సేవ, తోమాలసేవ, ఉదయం అర్చనలు నిర్వహించి స్వామివారిని విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో పూజాధికాలను చేసారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు కాలినడకన ఆలయానికి చేరుకుని, ఏడువారాల నోము నోచుకుని, స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు దాత సహకారంతో అన్నదానం చేసారు. రాత్రి స్వామివారికి ఊంజల్ సేవ జరిపారు.

తగిన మోతాదులో ఎరువులు వినియోగించాలి



అత్తిలి మండలం పాలూరు రైతు భరోసా కేంద్రంలో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరరావు

అత్తిలి: వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటిస్తూ, దాళ్వాసాగులో మంచి దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరరావు చెప్పారు. అత్తిలి మండలం పాలూరు రైతు భరోసా కేంద్రంలో శనివారం ఆయన ఎరువుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు అవసరమైన మేరకు ఎరువులు వాడాలన్నారు. వరిలో జింక్‌లోపం కనిపించినట్లయితే ఒక లీటరు నీటికి 2 గ్రాముల చిలేటెడ్ జింక్ కలిపి వారం, పదిరోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలని చెప్పారు. దాళ్వాసాగులో రైతులు 1121 రకం ఎక్కువగా సాగుచేస్తున్నారని, దీనికి బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు వచ్చే లక్షణం ఎక్కువగా ఉందన్నారు. ఆకు ఎండు తెగులు గుర్తించిన వెంటనే 4 నుంచి 5 రోజులు పొలంలో నీరుతీసి ఎండబెట్టాలన్నారు. రైతులు అనవసరంగా ముందస్తు స్ప్రేయింగ్స్ చేయరాదని, దీనివల్ల పెట్టుబడి అధికం అవుతుందని తెలిపారు. పైరు పై పురుగు, తెగులు ఉధృతి కనిపిస్తేనే మందులు వాడాలన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా అందుతున్న సేవలు, ఈ పంటపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి రాజేష్, సర్పంచ్ తానుకొండ దయామణి, ఉపసర్పంచ్ రాపేటి సింహాచలం, ఎంపీటీసీ సభ్యుడు శరకడం రామలింగ విష్ణుమూర్తి, వీఏఏ సాహిత్యదావీదు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం



విద్యార్థులకు గట్టిం మాణిక్యాలరావు చేతుల మీదుగా సర్టిఫికెట్స్ బహుకరిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్‌క్లబ్ ఆఫ్ స్పిరిట్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. పట్టణంలోని సిపాయిపేట ఎ–టెక్ కంప్యూటర్స్ నూతన శాఖ కార్యాలయంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థినీ విద్యార్థులకు శనివారం సాయంత్రం సర్టిఫికెట్స్ బహుకరించారు. స్పిరిట్ అధ్యక్షురాలు నూకల జయభారతి అధ్యక్షత వహించారు. తొలుత తాడేపల్లిగూడెం స్పిరిట్ లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు, లయన్స్‌క్లబ్ ఫస్ట్ జిల్లా గవర్నర్, క్రైం డిన్నెస్ సొసైటీ వ్యవస్థాపకుడు గట్టిం మాణిక్యాలరావు చికాగోలో జరుగుతున్న అంతర్జాతీయ జిల్లా గవర్నర్ల శిక్షణా తరగతులకు హాజరవుతున్న సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. గట్టింనకు అభినందనలు చెబుతూ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ ఛైర్మన్ వట్టిప్రోలు రాము, పూర్వ అధ్యక్షుడు పొన్నగంటి శ్రీనివాస్, సీఏ ఎస్‌వీ రమణారావు, బత్తుల ప్రసాద్, టి.పాండురంగారావు, నూకల నాగ మల్లేశ్వరరావు, ఎ.రంజిత్, నార్ని చిన్నబాబు, ఎల్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన విద్యాబోధన



ఎర్రనీలిగుంట గ్రామంలో ఇంటింటా ప్రభుత్వ పాఠశాల కార్యక్రమం ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అత్తిలి: జగనన్న విద్యాకానుక ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని, కష్టపడి చదువుకుని అత్యున్నతస్థాయికి చేరుకోవాలని బల్లిపాడు గ్రామ సర్పంచ్ కసిరెడ్డి బాలలక్ష్మీనారాయణ అన్నారు. బల్లిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైఎస్సార్‌సీఎం దత్ ఆధ్వర్యంలో పాఠశాల పనివేళల అనంతరం నిర్వహిస్తున్న ఇంటింటికీ ప్రభుత్వ పాఠశాల కార్యక్రమంలో భాగంగా శనివారం అత్తిలి మండలం వరిఘేడు శివారు ఎర్రనీలిగుంట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ బాలాజీ మాట్లాడుతూ ఉత్తమమైన విద్యాబోధన చేస్తూ, మంచి ఉత్తీర్ణతాశాతం సాధిస్తున్న బల్లిపాడు ఉన్నత పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలన్నా రు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దత్ మాట్లాడుతూ తమ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషు మీడియాలు ఉన్నాయని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. తమ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు, జగనన్న విద్యాకానుక పథకంలో భాగంగా ప్రభుత్వం కల్పించే ఉచిత సదుపాయాలు, జగనన్న గోరుముద్ద పథకం వంటి వాటి గురించి తల్లిదండ్రులకు వివరించారు. పదో తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, వారి ప్రగతిని తల్లిదండ్రులకు వివరిస్తున్నామని తెలిపారు. టెన్త్ పరీక్షలు సమీపిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో తమ పిల్లలు ప్రణాళికా బద్ధకంగా చదువుకునేలా చూడాలన్నారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేరికలను ప్రోత్సహించడం కోసం పాఠశాల పనివేళల అనంతరం ఉపాధ్యాయులందరం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నామని హెచ్ఎం దత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

తణుకు టౌన్: మైనర్ బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్దేశించిన వయస్సులోనే వివాహం చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె కృష్ణకుమారి చెప్పారు. శనివారం తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల వలన కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, వీఆర్‌వో సుబ్బారావు, ఎంఎస్‌కే సుభాషిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

పైడిపర్రు ఉన్నత పాఠశాలలో డీఈవో తనిఖీ



ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ వెంకట రమణ

తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం పైడిపర్రులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు–నేడు పథకంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను జిల్లా విద్యా శాఖాధికారి ఆర్ వెంకటరమణ పరిశీలించారు. శనివారం పైడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షిక తనిఖీల్లో భాగంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణకు సంబంధించిన వివిధ రికార్డులతో పాటు పాఠశాలలో నాడు–నేడు పథకంలో చేపట్టిన వివిధ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి ప్రశంసించారు. తణుకు డీవైఈవో కార్యాలయ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేలపాటి వెంకట రమణ, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌పీజీ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



మాట్లాడుతున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు గుడిమెట్ల గంగాధరరెడ్డి

అత్తిలి: పశ్చిమ గోదావరి జిల్లా ఎల్‌పీజీ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం అత్తిలి జీవీఆర్ గ్యాస్ ఏజన్సీలో జరిగింది. జిల్లా ఎల్‌పీజీ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నెక్కంటి వేణుగోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా ఏఎస్‌వీ గోపాలకృష్ణ, సెక్రటరీగా ఐ మాధవ శ్రీనివాసరావు, కోశాధికారిగా గుడిమెట్ల విజయ్‌నాగ సాయిరెడ్డి ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఎల్‌పీజీ డీలర్స్ అసోసియేషన్ ఉండగా, విభజన అనంతరం పశ్చిమ గోదావరి జిల్లా ఎల్‌పీజీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పడిందని అత్తిలి జీవీఆర్ గ్యాస్ ఏజన్సీ నిర్వాహకుడు గుడిమెట్ల గంగాధరరెడ్డి చెప్పారు. ఈకార్యక్రమానికి హెచ్‌పీసీఎల్ నిర్వాహకులు 19 మంది, ఐఓసీఎల్ నుంచి 19, భారత్‌గ్యాస్‌నుంచి ఐదుగురు హాజరయ్యారని ఆయన తెలిపారు.

ఆదర్శ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలిగా రత్నకుమారి



గంజి సుగుణ రత్నకుమారి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఆదర్శ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షురాలుగా ద్వారకాతిరుమల మండలం పి.కన్నపురం గ్రామానికి చెందిన గంజి సుగుణ రత్నకుమారిని ఎంపిక చేశారు. ఆర్గనైజేషన్ కార్యవర్గ సమావేశం ఆర్గనైజేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు రొక్కాల నాగ బుజ్జి ఆధ్వర్యంలో శనివారం తాడేపల్లిగూడెం పట్టణంలో జరిగింది. రత్నకుమారిని మాట్లాడుతూ ఆదర్శ సోషల్ సర్వీస్ ద్వారా పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

పెంటపాడు: మండలంలో గృహ నిర్మాణాలకు సంబంధించి జగనన్న కాలనీ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ కోరారు. పెంటపాడు మండల సమావేశ మందిరంలో శనివారం హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ ఇతర సిబ్బందికి గృహ నిర్మాణాలకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జగనన్న లేఅవుట్‌ల్లో ప్రగతిని సమీక్షించారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని ఇళ్లపై సిబ్బందిని, ఇంజనీరింగ్ సహాయకులను ప్రశ్నించారు. బీబీఎల్ లెవిల్ నుంచి బీఎల్ లెవిల్‌కు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ ప్రసాద్, ఎంపీడీవో డి. దామోదరరావు, ఏఈ రాజేంద్రకుమార్, వర్కు ఇన్‌స్పెక్టర్‌లు జయరాజు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నకే సాధ్యం

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- నీలాద్రిపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



నీలాద్రిపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం సాయంత్రం తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ దోపిడీదారులంతా ఒక పక్క ఉంటే పేదల పక్షాన సీఎం జగన్ ఉంటూ ఒంటరిగా పోరాటం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుంటే సోమరిపోతులను చేస్తున్నారంటూ చంద్రబాబు వ్యాఖ్యానించడం సిగ్గు చేటన్నారు. చంద్రబాబు తన హయాంలో ఏనాడైనా పేదలకు సంక్షేమ పథకాలు అందించారా ?అని ప్రశ్నించారు. మహిళలను చంద్రబాబు నమ్మించి మోసం చేశాడని విమర్శించారు. జగన్ పాలనలో పేదోడికి న్యాయం జరుగుతుంటే సహించడం లేదన్నారు. దీనికి ఎల్లో మీడియా వత్తాసు పాడుతూ జగన్ పాలనపై దుష్ప్రచారం చేస్తోందన్నారు. పేదల గురించి ఆలోచించలేని పవన్ రాజకీయాల్లో ఏం చేయగలడని ప్రశ్నించారు. ఆయనకు నీతి, నియమం ఉందా ? అని నిలదీశారు. ఓట్లు రాకపోయినా చంద్రబాబు ఇచ్చే కుక్క బిస్కెట్లతో పబ్బం గడుపుకుంటున్నాడని విమర్శించారు. టీడీపీ ఇచ్చే సొమ్ములకు జనసేన, కమ్యూనిస్టులు అమ్ముడుపోయారని ఆరోపించారు. సీపీఐ గతంలో పేదోడి పక్షాన నిలబడేదని, నేడు చంద్రబాబుకు తాళం వేస్తుందని దుయ్యబట్టారు. దారిద్ర రేఖకు ఎగువనున్న వారికి సైతం సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు ఆర్‌బీకే వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కోసం నాడు–నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. తాజాగా విద్యార్థులకు అల్పాహారంగా రాగి మాల్ట్ అందించేందుకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఏనాడు చంద్రబాబు ఇటువంటి ఆలోచన చేయలేదన్నారు. జగన్ పాలనలో ప్రతి పేదోడికి సంపూర్ణ న్యాయం జరుగుతుందని, ఈ పాలనను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పానుకుమాటి శేషులత, సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ సూర్పని రామకృష్ణ, ఎమ్పీటీసీలు మట్ట సత్యనారాయణ, మార్లపూడి సుబ్బారావు, జంపెల్ల సత్యవతి, సర్పంచ్‌లు చింతా వెంకట్రావు, ఉప సర్పంచ్ మేణ్ణి రామారావు, సొసైటీ ఛైర్మన్లు వెలిశెట్టి నరేంద్రకుమార్, జడ్డు హరిబాబు, చిక్కాల సత్యనారాయణ, గుమ్మళ్ళ తాతారావు, పరిమి తులసీదాస్, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి (పెద్దబ్బులు రెడ్డి), మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్, మండల సేవాదళ్ ఛైర్మన్ కొండుబోయిన కృపావరం, మండల మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు కొల్లా విజయలక్ష్మికుమారి, తహసీల్దార్ వైకేవీ.అప్పారావు, ఎంపీడీవో ఎం.వెంకటేష్, పీఆర్ ఏఈ జి.పవన్‌కుమార్, కార్యదర్శి టి.పవన్‌కుమార్, హౌసింగ్ ఏఈ వైవి.వెంకట్రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

తెలుగు 'వికీ'కి వందనం!



ఆంగ్ల వికీపీడియాకు దీటుగా 'తెలుగు వికీ'

- ఉభయ రాష్ట్రాల్లోని జిల్లా పునర్వ్యవస్థీకరణ సమగ్ర సమాచారం నిక్షిప్తం
- 27 వేల రెవెన్యూ గ్రామాల వివరాలతో తెలుగు వికీపీడియా బలోపేతం

సాక్షి, అమరావతి: మనకు ఏదైనా సమాచారం అవసరమైతే మొదటగా వెదికేది వికీపీడియా. ప్రపంచంలో ఎటువంటి సమాచారాన్నైనా ఒక్క క్లిక్‌తో మనకు అందిస్తుంది వికీపీడియా. ఇప్పుడు వికీపీడియా తెలుగులోనూ విశ్వ విజ్ఞానాన్ని అందిస్తోంది. మధురమైన తెలుగు భాషను ప్రపంచానికి పరిచయం చేస్తూనే.. ప్రపంచ విశేషాలను తెలుగు వారికి అందిస్తోంది 'తెలుగు వికీపీడియా'. తొలినాళ్లలో ఎవరూ గుర్తించని ఈ 'అద్భుత తెలుగు సమాచార వేదిక' ఆంగ్ల వికీపీడియాను సైతం అధిగమిస్తోంది. దేశంలోని ఇతర భారతీయ భాషల వికీపీడియాలు కూడా ఇవ్వలేనంతగా తెలుగులో ఖచ్చితత్వంతో కూడిన సమాచారాన్ని సమకూరుస్తోంది. ఈ క్రమంలోనే 2016లో తెలంగాణలో, తాజాగా ఏపీలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత వాటి భౌగోళిక సరిహద్దుల వివరాలను ఒకచోట చేర్చి సమగ్రమైన రూపాన్ని తెలుగు వికీపీడియన్లు అందించడం విశేషం. 2003లో డిసెంబర్ 10న తెలుగు వికీపీడియా అందుబాటులోకి వచ్చినప్పటికీ, 2006 నుంచి పూర్తి స్థాయిలో సమాచారాన్ని అందిస్తోంది.

27వేలకుపైగా గ్రామాల సమాచారం

ఆంగ్ల వికీపీడియాలో వేలాది మంది లక్షల వ్యాసాలు రాస్తుంటారు. కానీ తెలుగు వికీపీడియాలో రాసే వాళ్లను వేళ్లపై లెక్కించవచ్చు. ఐతేనేం.. ఆ కొద్దిమందే సమగ్ర సమాచారాన్ని అందిస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో 27 వేలకు పైగా రెవెన్యూ గ్రామాలు, వాటి మండలాలు, జిల్లాలపై వ్యాసాలు రాయడం ఒక చరిత్ర. ఈ సమాచారం ఒక్క తెలుగు వికీలో తప్ప ఎక్కడా లభించదు. ఈ మొత్తం సమాచారాన్ని ముద్రిస్తే 60 వేల పేజీల గ్రంథం అవుతుంది. దీనిని ఎవరైనా ఉచితంగా వినియోగించుకోవచ్చు.

ముఖ్యంగా ఇవి..

- ఆంగ్ల వికీలో ఇప్పటి వరకు 66.10లక్షల వ్యాసాలు నాలుగు బిలియన్లకుపైగా పదాలతో ఉన్నాయి. నిత్యం ఎన్నో అప్‌డేట్‌లు వస్తున్నాయి
- కానీ, తెలుగు వికీలో సమాచారం ఆశించినంత స్థాయిలో లేదు. తెలుగులో 80,778 వ్యాసాలు మాత్రమే ఉన్నాయి.
- వాస్తవానికి వందల సంఖ్యలో ఔత్సాహికులు స్వచ్ఛందంగా తెలుగు వికీపీడియాకు వ్యాసాలు రాస్తుండగా, ఇందులో నిత్యం పని చేసే వారు 50 మంది లోపే.
- తెలుగు వికీపీడియన్లలో రిటైర్డ్ ఉద్యోగులు, ఔత్సాహిక తెలుగు ప్రేమికులు, గృహిణులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, విద్యార్థులు ఇలా అనేక వర్గాలు పని చేస్తూ తెలుగు పరిరక్షణకు కృషి చేస్తున్నారు.
- 2014లో విజయవాడలో జరిగిన తెలుగు వికీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 80 మంది వికీపీడియన్లు హాజరయ్యారు. ఇందులో 20 మంది ఇతర భాషల వారు ఉన్నారు. 2015లో తిరుపతిలో జరిగిన 11వ వార్షికోత్సవంలో 80 మంది వరకు పాల్గొన్నారు.

అడ్మిన్ల పర్యవేక్షణలో..

తెలుగు వికీపీడియాలో ఖచ్చితమైన సమాచారానికి మాత్రమే చోటు లభిస్తుంది. ఔత్సాహికుల్లో అనుభవజ్ఞులు అడ్మిన్లుగా వ్యవహరిస్తూ నిత్యం వ్యాసాలను పరిశీలిస్తుంటారు. పొరపాట్లు ఉంటే వాటిని సరి చేస్తూ పాఠకులకు చేరవేస్తున్నారు. ఇక్కడ ఓటింగ్ ద్వారా అడ్మిన్లను ఎంపిక చేయడం, అవసరమైతే తొలగించడం కూడా చేస్తారు. తెలుగు వికీలో 14 మంది అడ్మిన్లుగా పని చేస్తున్నారు. ప్రపంచంతో పాటు భారతదేశ రాష్ట్రాలు, జిల్లాల సమాచారం తెలుగులో అందుబాటులోకి తెచ్చారు. ఇటీవల అనువాద వ్యాసాలను కూడా పెంచుతున్నారు.

మరింత బలోపేతానికి కృషి

నేను ప్రైవేటుగా ఉద్యోగం చేస్తూ తెలుగు వికీపీడియాకు పని చేస్తున్నాను. ప్రభుత్వాలు విడుదల చేసిన డేటాపై ఆధారపడి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వాడి జిల్లాలు, మండలాల సరిహద్దులు, మ్యాపులను స్వయంగా తయారు చేశాం. ఈ పేజీల్లో రాసిన ప్రతి అంకె, ప్రతి సమాచారమూ ఖచ్చితత్వంతో ఉండేలా చూస్తాం. ఆధారాన్ని ప్రతి పేజీలోనూ మూలాలుగా చూపిస్తాం. అంతేకాదు.. ఏ పేజీలోనైనా ఏదైనా సమాచారం తప్పుగా ఉందనో, అసలు లేదనో మీరు గమనిస్తే, మీరే స్వయంగా మార్పులు చెయ్యవచ్చు. తెలుగు వికీపీడియాలో ఉన్న సమాచారానికి కాపీరైట్ ఉండదు. తెలుగు వికీపీడియా బలోపేతానికి వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాం.

– పవన్ సంతోష్,
తెలుగు వికీపీడియన్, విజయవాడ

మీరూ వికీపీడియన్ కావొచ్చు

వెబ్‌సైట్‌లో ఖాతాను సృష్టించుకోవడం లేదా గెస్ట్‌గా అయినా ఎవరైనా వికీపీడియన్‌గా మారవచ్చు. ఎటువంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. పెన్‌నేమ్‌తో కూడా వ్యాసాలు అందించవచ్చు. కొత్తగా వచ్చిన వారికి ఒక గురువును కూడా జత చేస్తారు. వారి సూచనలతో నెమ్మదిగా అక్షర దోషాలను గుర్తించడం, వ్యాసాలు రాయడం అలవాటు చేస్తారు. ప్రతి వికీపీడియా వ్యాసానికి ప్రత్యేక శైలి ఉంటుంది. దానిని అనుసరించే వ్యాసాలు రాయాలి. మారుమూల గ్రామాల్లోని విశేషాలు, సంస్కృతితో పాటు ఎవరైనా సామాజిక కోణంలో స్వయంగా తీసిన ఫొటోలు కూడా పొందుపరచవచ్చు.

5 కొత్త మెడికల్ కాలేజీల్లో వచ్చే ఏడాది అడ్మిషన్లు!

2024 - 25లో మరో ఐదు వైద్య కళాశాలల్లో మొదలు

- రూ.8,480 కోట్ల వ్యయంతో 17 కొత్త వైద్య కళాశాలలు
- వరుసగా మూడేళ్లలో అదనంగా 2,550 మెడికల్ సీట్లు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వైద్య విద్యకు మహర్దశ పట్టనుంది. వరుసగా మూడేళ్లలో 750, 750, 1,050 చొప్పున ఎంబీబీఎస్ సీట్లు అదనంగా అందుబాటులోకి రానున్నాయి. వైద్య విద్యా రంగంలో విద్యార్థులకు విస్తృత అవకాశాలు కలగనున్నాయి. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ఏకంగా 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందుకోసం రూ.8,480 కోట్లు వ్యయం చేస్తోంది. 2023-24 విద్యా సంవత్సరంలో ఐదు కొత్త వైద్య కళాశాలల్లో అడ్మిషన్‌లు ప్రారంభం కానున్నాయి. 2024-25లో మరో ఐదు కళాశాలల్లో అకడమిక్ కార్యకలాపాలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

యుద్ధ ప్రాతిపదికన..

రానున్న విద్యా సంవత్సరం నుంచి నంద్యాల, మచిలీపట్నం, విజయనగరం, ఏలూరు, రాజమండ్రిల్లో కొత్త వైద్య కళాశాలల అకడమిక్ కార్యకలాపాలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యుద్ధప్రాతిపదికన ఆయా ప్రాంతాల్లోని జిల్లా ఆస్పత్రులను బోధనాస్పత్రులుగా తీర్చిదిద్దుతున్నారు. మచిలీపట్నం మినహా మిగిలిన నాలుగు చోట్ల ప్రీ-ఇంజనీర్డ్ బిల్డింగ్ (పీఈబీ) నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. వీటిల్లో అకడమిక్ కార్యకలాపాలు ప్రారంభించడం ద్వారా వచ్చే ఏడాది రాష్ట్రంలో 750 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా సమకూరనున్నాయి.



అదనపు భవనాలు, పడకలు

2024-25లో అకడమిక్ కార్యకలాపాలు మొదలయ్యే వాటిల్లో పాడేరు, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని మెడికల్ కాలేజీలున్నాయి. పాడేరులో ఇప్పటికే 150 పడకల ప్రభుత్వాస్పత్రి ఉండగా మిగిలిన నాలుగు చోట్ల వంద పడకల సామర్థ్యం కలిగిన ప్రభుత్వాస్పత్రులున్నాయి. ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం కొత్త వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలంటే 330 పడకల సామర్థ్యం కలిగిన బోధనాస్పత్రి అందుబాటులో ఉండాలి. ఈ క్రమంలో ఆయా ఆస్పత్రులను బోధనాస్పత్రులుగా తీర్చిదిద్ది అదనపు భవనాల నిర్మాణం, పడకల పెంపు చేపట్టనున్నారు. మిగిలిన ఏడు వైద్య కళాశాలలు 2025-26లో అకడమిక్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేయనున్నారు.

చేరువలో స్పెషాలిటీ వైద్యం

కొత్త వైద్య కళాశాలల్లో అకడమిక్ కార్యకలాపాలపై లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశాం. వచ్చే విద్యా సంవత్సరంలో 5 వైద్య కళాశాలల్లో అకడమిక్ కార్యకలాపాలు మొదలవుతాయి. అనంతరం మరో ఐదు కళాశాలల్లో ప్రారంభించేలా కృషి చేస్తున్నాం. పెద్ద ఎత్తున వైద్య కళాశాలల ఏర్పాటు ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్యతోపాటు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను మరింత చేరువ చేయడం సీఎం వైఎస్ జగన్ లక్ష్యం.

– ఎం.టి.కృష్ణబాబు,
వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి

మరింత వేగంగా రక్షణ

- అందుబాటులోకి ఆటోమేటెడ్ జియో అలర్ట్ వ్యవస్థ
- దీనిద్వారా ఘటనాస్థలికి దగ్గరలోని అన్ని స్టేషన్లకు సమాచారం
- అవసరమైనంత సిబ్బంది వేగంగా చేరుకునేలా చర్యలు
- ఇప్పటికే డయల్ 112తో అనుసంధానం
- త్వరలో డయల్ 100, దిశ యాప్‌లోనూ ఏర్పాటు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రజా భద్రతా వ్యవస్థను పోలీసు విభాగం మరింతగా బలోపేతం చేస్తోంది. ఏదైనా ఘటన జరిగితే ఆ పరిధిలోని పోలీస్ స్టేషన్‌తో పాటు సమీపంలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తక్షణమే స్పందించే విధంగా ఆటోమేటెడ్ జియో అలర్ట్(ఏజీఏ) వ్యవస్థను ప్రవేశపెట్టింది. దీనిని డయల్ 100, డయల్ 112, దిశ వ్యవస్థలను అనుసంధానించనుంది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా డయల్ 112కు ఏజీఏను అనుసంధానించారు. డయల్ 100, దిశ వ్యవస్థలకు కూడా త్వరలోనే ఈ ఫీచర్‌ను అనుసంధానించనున్నారు.

మరిన్ని పోలీస్‌స్టేషన్లు అప్రమత్తం..

ఇప్పటివరకు రాష్ట్రంలో డయల్ 100, డయల్ 112, దిశ యాప్‌లను పోలీసు శాఖ అందుబాటులో ఉంచింది. ఎవరైనా వీటి ద్వారా సంప్రదిస్తే వెంటనే రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ వ్యవస్థకు సమాచారం అందుతోంది. అక్కడి సిబ్బంది.. ఘటన జరిగిన ప్రదేశం ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందో.. ఆ స్టేషన్ పోలీసులను అప్రమత్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు ఘటనాస్థలికి వెళ్లి భద్రత కల్పిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఘటన జరిగిన ప్రదేశం సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు దూరంలో ఉంటోంది. మరోవైపు ఆ పరిధిలోకి రాకపోయినప్పటికీ మరో పోలీస్‌స్టేషన్ ఘటనాస్థలికి సమీపంలోనే ఉంటోంది. ఇలాంటి సందర్భాల్లో సంబంధిత పోలీస్‌స్టేషన్ సిబ్బంది కంటే కూడా.. ఘటనా స్థలికి సమీపంలోని పోలీస్‌స్టేషన్ సిబ్బందే త్వరగా చేరుకునే అవకాశముంది. అందుకే ఏదైనా ఘటన జరిగితే సంబంధిత పోలీస్‌స్టేషన్‌తో పాటు సమీపంలోని పోలీస్‌స్టేషన్ల అధికారులను కూడా రంగంలోకి దించాలని పోలీసు శాఖ నిర్ణయించింది. దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వంటి నేరాలకు పాల్పడి పరారయ్యేవారిని వెంటనే పట్టుకునేందుకు.. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

దశలవారీగా విస్తరణ..

ఏజీఏ వ్యవస్థను డయల్ 100, డయల్ 112, దిశ మొబైల్ యాప్‌లలో అందుబాటులోకి తేవాలని పోలీసు విభాగం నిర్ణయించింది. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా డయల్ 112తో ఈ వ్యవస్థను అనుసంధానించారు. సహాయం కోసం డయల్ 112కు ఎవరైనా ఫోన్ చేస్తే.. రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌కు కనెక్ట్ అవుతోంది. వెంటనే కమాండ్ కంట్రోల్.. సంబంధిత పోలీస్‌స్టేషన్‌తో పాటు సమీపంలోని పోలీస్‌స్టేషన్లను కూడా అప్రమత్తం చేస్తారు. దాంతో తీవ్రతను బట్టి రెండు, మూడు పోలీస్‌స్టేషన్ల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంటున్నారు. ఈ వ్యవస్థ పనితీరును పరిశీలించి అవసరమైన మార్పులు చేసిన తర్వాత.. డయల్ 100, దిశ మొబైల్ యాప్‌లలోనూ ఏజీఏను అనుసంధానించాలని పోలీస్ శాఖ నిర్ణయించింది. తద్వారా ప్రజా భద్రత వ్యవస్థను మరింత బలోపేతం చేయగలమని భావిస్తోంది.

బలహీన గిరిజనానికి బలమైన ఊతం

అంతరించే ప్రమాదమున్న గిరిజనుల కోసం ఏపీ సర్కారు ప్రత్యేక చర్యలు

- దేశంలో ఈ జాబితాలో 75 గిరిజన సమూహాలు.. ఏపీలో 9 తెగలు
- ఇప్పటికే నవరత్నాలతో సంక్షేమాన్ని అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రానున్న మూడేళ్లలో రూ.15 వేల కోట్లు వెచ్చించేందుకు ప్రతిపాదించిన కేంద్రం

సాక్షి, అమరావతి: దేశంలో అంతరించే ప్రమాద జాబితాలో ఉన్న 75 గిరిజన తెగలను ప్రత్యేక బలహీనమైన గిరిజన సమూహాలు (పీవీటీజీ)గా గుర్తించి ఆయా తెగల సంరక్షణతోపాటు వారికి బలమైన ఊతమిచ్చేలా చర్యలు ఊపందుకున్నాయి. రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఇదే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కొత్త కార్యాచరణ ప్రకటించడం మరింత కలిసివచ్చే అంశంగా మారనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో గిరిజన సంక్షేమానికి, అభివృద్ధికి చేపట్టిన చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ఎస్టీ కాంపొనెంట్ (ఉప ప్రణాళిక) ద్వారా చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో రూ.12,487.48 కోట్లను గిరిజనుల కోసం ఖర్చు చేస్తే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కేవలం మూడున్నరేళ్లలోనే రూ.15,589.38 కోట్లు ఖర్చు చేసింది. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేటాయించిన మొత్తం కంటే ప్రస్తుత ప్రభుత్వం ఈ మూడున్నరేళ్లలో రూ.3,101.90 కోట్లు అదనంగా ఖర్చు చేయడం రికార్డు.

అనేక చర్యలతో..

కాగా, గిరిజన తెగల సంక్షేమానికి సైతం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. నవరత్నాలతోపాటు వారికి అనేక విధాలుగా నేరుగా లబ్ధి చేకూరుస్తోంది. గిరిజనులకు భూమి హక్కు(ఆర్వోఎఫ్ఆర్, డీకేటీ పట్టాలు) ఇవ్వడంలో దేశంలోనే వైస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అగ్రస్థానం కావడం గమనార్హం. రాష్ట్రంలో గడచిన 12 ఏళ్లలో 2.34 లక్షల ఎకరాలను పట్టాలుగా (దీనిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ పంచిందే ఎక్కువ) పంపిణీ జరిగింది. కాగా, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా 2.48,887 లక్షల ఎకరాలను పంచి రికార్డు సృష్టించింది. ప్రత్యేక గిరిజన విశ్వవిద్యాలయం, వైద్య కళాశాల, ఇంజనీరింగ్ కాలేజీ, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వంటివి నెలకొల్పి ఎస్టీలకు సాంకేతిక, వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చింది. గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ద్వారా అటవీ ఉత్పత్తుల కొనుగోలు, మార్కెటింగ్‌కు ఊతమిస్తోంది. అరకు కాఫీ, నల్లమల నన్నారి వంటి అటవీ ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్‌ను కల్పించి గిరిజనులను ప్రోత్సహిస్తున్నారు.



రాష్ట్రపతి ఆదేశాలతో..

అంతరించే ప్రమాదమున్న జాతుల సంరక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలతో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశంలో అంతరించే ప్రమాద జాబితాలో ఉన్న 75 గిరిజన తెగల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరింత ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా దేశవ్యాప్తంగా 75 పీవీటీజీల స్థితిగతులపై క్షేత్రస్థాయి అధికారులు అధ్యయనం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో 9 పీవీటీజీల జీనవ పరిస్థితులపై పరిశీలన జరుగుతోంది. గత నెల 27 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగం సహకారంతో కేంద్ర బృందాలు క్షేత్రస్థాయి అధ్యయనం చేపట్టాయి. పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) పరిధిలోని మూడు ప్రాంతాల్లో కేంద్ర బృందాలు డొంగ్రియా కోండ్, బోండా పోర్జా, పరంగి పోర్జా తెగల జీవన పరిస్థితిని, వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాయి. వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఆ బృందాలు కేంద్రానికి నివేదించనున్నాయి.

మూడేళ్ల మిషన్

దేశంలో బలహీన గిరిజన సమూహాల (పీవీటీజీ) సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మూడేళ్లపాటు ప్రత్యేక మిషన్(కార్యాచరణ)ను అమలు చేయనున్నట్టు కేంద్రం ప్రకటించింది. ఇందుకోసం మూడేళ్లలో రూ.15 వేల కోట్లను ఖర్చు చేయనున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బడ్జెట్‌లో ప్రతిపాదించడం గమనార్హం. ఈ పథకంలో దేశంలోని 75 గిరిజన తెగలకు ప్రత్యేక లబ్ధి చేకూర్చనున్నారు. తద్వారా ఏపీలోని గిరిజన తెగలకు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా మరింత మేలు కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి

ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ సంక్షేమ సంఘం

గుంటూరు మెడికల్: ఓ టీవీ ఛానల్ ప్రోగ్రాంలో సినీనటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నర్సులపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని నర్సులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వచ్ఛంద ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అన్‌స్టాపబుల్ అనే కార్యక్రమంలో జనసేన అధినేత, సినీనటుడు పవన్ కళ్యాణ్‌తో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. బాలకృష్ణ గతంలోనూ తనకు వైద్య సేవలు అందించిన ఒక నర్స్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. నర్సులపై చేసిన వ్యాఖ్యలకు బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

బాబు, దత్తపుత్రుడి ఎత్తులను ప్రజలు చిత్తు చేస్తారు

- జగనన్న విదేశీ విద్యా దీవెన చరిత్రాత్మకం
- కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు



సాక్షి, అమరావతి: చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు కలిసి అధికారం కోసం మళ్లీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, వారి ఎత్తులను ప్రజలు చిత్తు చేస్తారని రాష్ట్ర కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ అడపా శేషగిరి అన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం చరిత్రాత్మకమని చెప్పారు. శనివారం ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ పథకం కింద అడ్మిషన్ పొందిన 213 మందిలో 45 మంది కాపు విద్యార్థులు ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఈ పథకానికి సంబంధించి గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం రాజకీయ వారసత్వం కోసమే లోకేశ్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. చంద్రబాబు రోడ్డుపై సమావేశం పెట్టి జనాన్ని చంపేశాడని, లోకేశ్ పాదయాత్ర ప్రారంభం రోజునే అపశ్రుతి చోటు చేసుకుందని చెప్పారు. పవన్ వారాహి రాష్ట్రంలో అతిపెద్ద వింత అని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సీఎం వైఎస్ జగన్‌కు రాష్ట్ర ప్రజల అండదండలు, దేవుడి ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు.

అశ్వాలేవీ..? లొట్టిపిట్టలెక్కడ



దేశంలో తగ్గుతున్న గుర్రాలు, ఒంటెలు

గార్దభాలు, సూకరాలు సైతం గుర్రాల బాటలోనే

దేశంలో మొత్తంగా పశు సంపద కొంతమేర పెరిగినా.. ఒంటెలు, గుర్రాల వంటి జంతువుల సంఖ్యలో 9 శాతం క్షీణత నమోదైంది. 2.90 లక్షల గుర్రాలు తగ్గిపోగా.. 1.50 లక్షల ఒంటెలు కనుమరుగయ్యాయి. గాడిదలు, పందుల సంఖ్య సైతం గణనీయంగా తగ్గిపోయింది. అయితే సంకర జాతి పశువుల సంఖ్య 26.9 శాతం పెరిగింది. దేశవ్యాప్తంగా 6.60 లక్షల గ్రామాలు.. 89 వేల పట్టణాల్లోని 27 కోట్లకు పైగా గృహాలు, ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన 20వ పశుగణన నివేదిక ఈ విషయాల్ని తేటతెల్లం చేసింది.

పశుగణన ఏం తేల్చిందంటే..

- 2012 – 2019 మధ్య మొత్తం పశువుల జనాభాలో 4.6 శాతం పెరుగుదల నమోదైంది.
- దేశంలో ఒంటెలు 84 శాతం రాజస్థాన్‌లో ఉండగా.. 11 శాతం గుజరాత్‌లో ఉన్నాయి.
- 2012 నుంచి 2019 సంవత్సరం నాటికి దేశంలో ఒంటెల జనాభా 4 లక్షల నుంచి 2.5 లక్షలకు తగ్గింది.
- ఇక 2012 నుంచి 2019 మధ్య గుర్రాల సంఖ్య 6.3 లక్షల నుంచి 3.4 లక్షలకు తగ్గింది.
- ఇతర దేశాలకు చెందిన, సంకర జాతి పశువుల జనాభా 2012తో పోలిస్తే 2019లో 26.9 శాతం పెరిగింది.
- 2012తో పోలిస్తే దేశీయ (దేశవాళీ) పశువులలో 6 శాతం క్షీణత ఉంది.
- గత గణనతో పోలిస్తే.. 2019లో దేశంలో మొత్తం పౌల్ట్రీ 851.81 మిలియన్లకు చేరటం ద్వారా 16.8 శాతం వృద్ధి నమోదు చేసింది.
- 2012తో పోలిస్తే 2019 నాటికి దేశంలో పెరటి కోళ్ల పెంపకం 48.8 శాతం పెరిగి.. 317.07 మిలియన్లకు చేరింది.

తగ్గుదలకు కారణాలివీ..

- ఒంటెలు, గుర్రాల సంఖ్య తగ్గిపోవడానికి వ్యవసాయ రంగంలో వాటి వినియోగం తగ్గటమే కారణమని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ పేర్కొంది.
- గతంలో రవాణాకు ఒంటెలను వినియోగించేవారు. ఇది క్రమంగా తగ్గుతోంది.
- రాజస్థాన్‌లో మేత భూములు తగ్గడంతో వాటి పెంపకం కష్టంగా మారింది.
- ఇక విదేశాల నుంచి దిగుమతి చేసుకునే గుర్రాల పోషణకు పెట్టుబడి ఎక్కువగా అవుతోంది. దీంతో వీటి పెంపకం ఆర్థికంగా సాధ్యం కావడం లేదు.
- దేశీయ గుర్రపు జాతులను ఎక్కువగా పోలీస్ సేవలు లేదా వినోదాల కోసమే ఉపయోగిస్తున్నారు. – గుర్రాల పెంపకానికి పేరొందిన గుజరాత్‌లో తప్ప ఇతర రాష్ట్రాల్లో వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.
- అయితే ఒంటె జాతిని రక్షించడానికి రాజస్థాన్ ప్రభుత్వం ఒంటెను రాష్ట్ర జంతువుగా ప్రకటించి పలు రక్షణ చర్యలు చేపట్టింది. అలాగే గుజరాత్ ప్రభుత్వం వాటి రక్షణకు చర్యలు తీసుకుంది. కచ్ ప్రాంతంలో ఒంటె పాల సేకరణ, ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసింది.



దేశంలో పశు జనాభా ఇలా.. (మిలియన్లలో)

కేటగిరీ	2012	2019	వృద్ధి శాతం
పశువులు	190.90	192.49	0.83
గేదెలు	108.70	109.85	1.06
గొర్రెలు	65.07	74.26	14.13
మేకలు	135.17	148.88	10.14
పందులు	10.29	9.06	-12.03
అడవి దున్నలు	0.30	0.38	26.66
జడల బర్రె	0.08	0.06	-25.00
గుర్రాలు	0.63	0.34	-45.58
కంచర గాడిదలు	0.23	0.08	-57.09
గాడిదలు	0.32	0.12	-61.23
ఒంటెలు	0.40	0.25	-37.05
మొత్తం	512.06	535.78	4.63

ఏపీలో 15.79 శాతం వృద్ధి

రాష్ట్రంలో పశు సంపదలో 15.79 శాతం వృద్ధి నమోదైంది. 2012 పశుగణనలో 2.94 కోట్ల పశు సంపద ఉండగా.. 2019 నాటికి 3.40 కోట్లకు పెరిగింది. పౌల్ట్రీ రంగంలోనూ భారీగా వృద్ధి నమోదైంది. 2012 గణన ప్రకారం రాష్ట్రంలో 80.6 మిలియన్ పౌల్ట్రీ జనాభా ఉంటే.. 2019 గణన నాటికి 107.9 మిలియన్లకు చేరింది. అంటే 33.85 శాతం వృద్ధి నమోదైంది. గొర్రెల జనాభాలోనూ 30 శాతం వృద్ధిరేటు నమోదైంది. 2012 గణన ప్రకారం రాష్ట్రంలో 13.6 మిలియన్ల గొర్రెలు ఉండగా.. 2019 నాటికి 17.60 మిలియన్లకు పెరిగాయి. అయితే గేదెల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది. 2012లో 6.50 మిలియన్ల గేదెలుంటే.. 2019 నాటికి 6.20 మిలియన్లకు తగ్గాయి.

– సాక్షి, అమరావతి